# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13, అక్టోబర్ 2023 16 పేజీలు


## చెక్ పోస్టులలో పటిష్టంగా తనిఖీలు చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి



8లో...



## సిఎం కేసిఆర్‌పై పోటీ చేస్తా.. హుజురాబాద్‌లో పోటీ చేస్తా

ఈటల సంచలన వ్యాఖ్యలు

ఈ ప్రభుత్వం ఇక రాదు.. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరుగనున్న శాసనసభ సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ ప్రజలు రాజకీయాలలో పెంచి పోషించి.. రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు పెట్టిన నా రాజకీయ భిక్ష అలాగే కాపాడుకుంటాను అన్నారు.రాష్ట్రంలో రేపు జరగబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నుండి పోటీ చేస్తా..

2లో..

## వెయ్..విజిలెయ్


ప్రజల చేతికి బ్రహ్మాస్త్రం

సి విజిల్ యాప్‌పై పెరుగుతున్న అవగాహన

ప్రతి పోలింగ్ బూత్‌లో 50 మంది యువకుల ఎంపిక

అభ్యర్థుల ప్రలోభాలపై పెరుగుతున్న నిఘా

2లో..




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఎన్నికలలో అక్రమాలు.. ప్రలోభాలు.. విద్వేషపూరిత ప్రసంగాలను నిఘా నేత్రం వెంటాడబోతోంది. ఎలక్షన్ కమిషన్ తెచ్చిన సి-విజిల్ యాప్ వినియోగం పెరుగుతుండడం, అభ్యర్థులకు ముచ్చమటలు పట్టిస్తోంది. ఒక్క ఫొటోతో యావత్ ఎలక్షన్ కమిషన్ స్పందించేలా ఏర్పాటు చేసిన ఈ యాప్‌పై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మందికి తగ్గకుండా యువతను ఎంపిక చేసి ఈ యాప్‌ను వినియోగించేలా కృషి చేస్తున్నారు. దీంతో గల్లీలో జరిగిన అక్రమాలు సైతం క్షణాల్లో ఢిల్లీ వరకూ చేరబోతున్నాయి. గత ఎన్నికల కన్నా ఈ ఎన్నికలలో ఈయాప్ వినియోగం పెరుగుతుండటం రాజకీయ పార్టీలకు మింగుడు పడని వ్యవహారంగా మారింది.

## రాజకీయ ప్రకటనలపై పకడ్బంధీగా పర్యవేక్షించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి

ఎంసీఎంసీ మీడదియా సెంటర్‌లను ప్రారంభించిన కలెక్టర్



కరీంనగర్, ప్రభాతవార్త: ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బంధీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాద్యమాల ద్వారా ప్రసారయమ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తారు. అంతేకాక ప్రచారం కొరకు అవసరమయ్యే అనుమతుల జారీ కొరకు ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని, మీడియా సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి ప్రారంభించారు.

2లో..

## ఉపాధ్యాయులు ప్రతివిద్యార్థిపై దృష్టిపెట్టి విద్యాప్రమాణాలు పెంచాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్




2లో..

# వెయ్..విజిలెయ్

మొదటి పేజీ తురువాయి..

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దుష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు.



ప్రజలు తమ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అయితే మీ ఫోన్‌లో స్పీడ్ ఎక్కువగా ఉండే ఇంటర్నెట్ కనెక్షన్, జీపీఎస్ యాక్సెస్ తప్పనిసరి. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ జెల్లీబీన్ కంటే ఎక్కువగానే ఉండాలి. అన్ని స్మార్ట్ ఫోన్లకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే రహస్యంగా ఫొటోలు తీయాలి. వాటిని సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు తెలపాలి. రెండు నిముషాల నిడివిగల వీడియో కూడా అప్‌లోడ్ చేయొచ్చు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా మీరు కంప్లైంట్ చేయొచ్చు. అంతేకాదు.. ఎవరైనా సభలు, సమావేశాల్లో విద్వేషపూరితంగా కామెంట్లు చేసినా ఫిర్యాదు ఇవ్వొచ్చు. మీరు పంపిన ఫొటోలు, వీడియోలు నేరుగా భారత, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వెళ్తాయి. జీపీఎస్ ట్రాక్ చేసి లొకేషన్ మ్యాప్ చేస్తారు. అక్కడ్నుంచి సమీపంలో ఉన్న డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటిని మీ లొకేషన్‌కు దగ్గర్లో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులకు పంపిస్తారు. వెంటనే స్పెషల్ పార్టీ రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాయి. ఇప్పటి వరకు కొన్ని ఫిర్యాదులపై ఇలాగే చర్యలు తీసుకున్నారు. ఇదంతా కొన్ని నిమిషాల్లోనే జరిగిపోతుంది. మీరు కంప్లైంట్ ఇచ్చినప్పుడు మీకు యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా మీ కంప్లైంట్ స్టేటస్ తెలుసుకోవచ్చు. కంప్లైంట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా మీకు ఫీడ్ బ్యాక్ వస్తుంది. బాధ్యతగల పౌరులు ఈ యాప్‌ను ఉపయోగించుకుంటే ఎన్నికల్లోత నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే. కాబట్టి బాధ్యత గల పౌరులుగా మీరు కూడా ఎన్నికల్లో అక్రమాలపై కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సంబంధిత అధికారలు తెలుపుతున్నారు. ఈ యాప్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్మూలించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ఫోటో లేదా వీడియో,ఇతర పత్రాల ద్వారా ఫిర్యాదును యాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు.అట్టి సమాచారం మేరకు సమీపంలోని ఫ్లయింగ్ స్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకొని అట్టి వాటిని పంచనమా,వీడియో గ్రఫీ చేస్తూ స్వాధీనం చేసుకోవడం,వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరుగుతుందని,డబ్బుకు సంబంధించిన వాటి నోట్లను డినామినేషన్ తప్పని సరిగా నమోదు చేయాలని,రవాణా చేస్తున్న వారి సంతకం కూడా తీసుకోవాలని తెలిపారు.అట్టి సరుకు,డబ్బు నిజంగా అన్ని రుజువులు ఉన్నట్లయితే జిల్లా కమీటికీ అప్పీలు చేసుకునే విధంగా తెలియపరచాలని సూచించారు.ఏదైనా సమాచారం జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు తెలియజేయాలనుకునే వారి కంట్రోల్ రూం నెంబర్ 1800 42507620కు గానీ,1950కు గాని కాల్‌చేసి తెలియపరచవచ్చని అన్నారు.జిల్లాలోని గోదాములను తనిఖీ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అధిక మొత్తంలో బ్యాంక్ ఖాతాల నుండి లావాదేవీలు జరిగినా వివరాలు, కొత్తగా ప్రారంభించిన ఖాతాల వివరాలు సమర్పించాలని బ్యాంక్ అదికారిని ఆదేశించారు.శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.జిల్లాలో 18 ఫ్లయింగ్ టీమ్‌లు రౌండ్ దక్లాక్ పనిచేస్తాయని,సర్వేలైన్స్ టీమ్‌లు,ఇతర టీమ్‌లు నిరంతరంగా ఎన్నికల నిర్వహణ సమయంలో పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవోలు రాజేశ్వర్, నరసింహామూర్తి, డిఎస్‌పి వెంకటస్వామి,ఎల్‌డిఎం వెంకట్‌రెడ్డి,ఇన్‌కమ్ టాక్స్ అధికారి మేరి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్‌పై పోటీ చేస్తా.. హుజురాబాద్‌లో పోటీ చేస్తా

మొదటి పేజీ తురువాయి..

ఇది నాకు ప్రజలు, బిజెపి పార్టీ ఇచ్చిన బలం అంటూ గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యాలు చేసారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మొదటి సారిగా హుజురాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల నుండే కాక, వేరే ప్రాంతాల నుండి బిజెపి దాని అనుబంధ సంస్థల ముఖ్య కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హజరైయ్యారు. ఈ సందర్బంగా ఈటల రాజేందర్ వాడి వేడిగా మాట్లాడుతూ నేను ఆరు ఫీట్‌ల హైట్ లేకపోవచ్చు.. రాజకీయ నేపథ్యంలో ఉన్న కుటుంబంలో నుంచి రాకపోవచ్చు కానీ, ప్రజల బాధల తెలిసినవాడిని.. తీర్చేవాడిని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో హోదాలో ఉన్నవాడితో కొట్లాడుతాం.. సైకోతో ఏం కొట్లాడుతాం.. పొలిటికల్ లీడర్ పొలిటికల్‌గా కొట్లాడాలి.. పొలిటికల్ లీడర్ ఏం చేసారో చెప్పుకోవాలి.. ఎవరి చరిత్ర ఏమిటో చెప్పుకోవాలి అంతిమంగా నిర్ణయించేది ప్రజలే అన్నారు. ఎన్నికల ప్రక్రియ అంత ఎన్నికల కమీషన్ చేతిలో ఉంటుంది. ఈ 50రోజులు మిమ్మల్ని నా కంటికి రెప్పాలా చూసుకునే బాధ్యత నాది అని ఈటల రాజేందర్ బిజెపి శ్రేణులకు అభయం ఇచ్చారు. ఈ ఎన్నికలలో రెవెన్యూ, పోలీస్, అధికారులు మిమ్మల్ని బెదిరిస్తే, మీపై అరచకాలు చేస్తే.. వాళ్ల చమడాలు తీస్తాను జాగ్రత్త.. అని చెప్పండి అంటూ హుకుం జారీ చేసారు. పక్షపాతంతో ఏ అధికారి వ్యవహరించిన వదిలిపెట్టే ప్రసక్తేలేదని, మా వాళ్లమీద చేయి పడితే వారి అంతు చూసేదాక వదిలిపెట్టనన్నారు. ఏ రాజకీయ పార్టీకైన అన్ని వర్గాల, అన్ని మతాల, అన్ని కులాల ప్రజానికాన్ని కడుపులో పెట్టుకుని కాపాడే బాధ్యత ఉంటుంది. భారత ప్రధాని నరేంద్రమోడి, ఎప్పుడు సబ్ కా సాత్.. సబ్ కా వికాస్..





సబ్ కా ప్రయాస్ అని చెబుతూ ఉంటారు. ఆ మాటలు పాటించవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**దెబ్బకొడితే.. దిమ్మతిరిగిపోతుంది..** ఈ రాష్ట్రంలో ప్రజల సేవకునిగా ఈటల రాజేందర్ అనే బిడ్డ ఒక్క పిలుపునిస్తే 10లక్షల మందితో సభ పెట్టే సత్తా ఉన్న వాళ్లం మనం. హుజురాబాద్‌లో ప్రతి బిడ్డగా ఉండాలని కోరుకుంటున్నాను. నా దగ్గర నుండి ఉప ఎన్నికల్లో వెళ్లిపోయిన నా వాళ్లు మా అన్న నుంచి దూరం అయి, ఏం సాధించుకున్నాం అని వారు ఆవేదన చెందుతున్నారు. దొడ్డి దారిన అధికారం తెచ్చుకుని ఇసుక కాంట్రాక్టులు తెచ్చుకుని, నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. గత ఎన్నికలలో నాయకులు అమ్ముడుపోయిన లోపాయికారి ఒప్పందాలు పెట్టుకున్న.. బరిగేసి కొట్లాడిన యువకులు, ప్రజలు ఉన్నారు. వాళ్లే నా ఆప్తులు.

**ఈ ప్రభుత్వం మళ్లీ రాదు..** తెలంగాణ సమాజానికి మాయ చెయడం రాదు. హుజురాబాద్ ప్రజలు పులిబిడ్డలు బరిగేసి కొట్లాడిన గడ్డ ఇది. గత రెండు సంవత్సరాలుగా పడుతున్న బాధ విముక్తి కావడానికి పీడకల విరుగుడు కావడానికి సమయం ఆసన్నమైందని ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. మళ్లీ డబ్బులు పట్టుకుని నాయకులు వస్తారు. తీసుకోండి ఓటు మాత్రం మనకే వెయ్యండి.. ఈటల రాజేందర్ వల్లనే దళితబంధు, గిరిజన బంధు, బిసి బంధు, కమ్యూనిటీ హాల్‌లు, ఇండ్ల స్థలాలు వచ్చాయని ప్రజలకు చెప్పండి. ఇక ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుంది. ఈ నెల 16వ తేదిన భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, గౌతం రాజు, నర్సింహరాజు, ముత్యంరావు, మహేందర్‌గౌడ్, కె సురేందర్‌రెడ్డి, కె రమారెడ్డి, స్వరూపతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ప్రతివిద్యార్థిపై దృష్టిపెట్టి విద్యాప్రమాణాలు పెంచాలి

మొదటి పేజీ తురువాయి..

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్





**మంథని రూరల్ - ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు తమ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థిపైన ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని కాకర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులకు అందుతున్న అల్పాహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. అనంతరం కలెక్టర్ పాఠశాల గదిలో విద్యార్థులతో కలసి నేలపైన కూర్చుని వారి విద్యాప్రమాణాలు చదువులు వారి ఆశయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి ఉన్నత లక్ష్యాలకు అనుగుణంగా చదువులో ముదుకు సాగాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలను పెంచేవిధంగా పనిచేయాలన్నారు. పాఠశాల ఆవరణలో న్యూట్రి గార్డెన్ ఏరా ్పటు చేయాలని న్యూట్రిగార్డెన్‌లో పెంచిన తాజా కూరగాయలతో విద్యార్థులకు ఆహారాన్ని అందించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బంధీగా అమలు చేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలను పరిశీలించారు. కలెక్టర్‌వెంట జిల్లా విద్యాధికారి డి. మాధవి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, సిడిపివో పద్మశ్రీ, ఎంఇవో దాసరి లక్ష్మి,సిఆర్‌పి స్వప ్న తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రకటనలపై పకడ్బంధీగా పర్యవేక్షించాలి

మొదటి పేజీ తురువాయి..

అంతేకాక ప్రచారం కొరకు అవసరమయ్యే అనుమతుల జారీ కొరకు ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని, మీడియా సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి ప్రారంభించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లో 2వ అంతస్తులో గల జిల్లా శిక్షణ కేంద్రం(ఎంసీహెచ్)లో ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీని, మీడియా సెంటర్‌ను సిపి, అదనపు కలెక్టర్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించిన క్రమంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళి అమలులోకి భాగాంగా వివిధ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా గురువారం ఎంసీఎంసీని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కమిటీ సభ్యులు నిరంతరం వివిధ వార్తపత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసారామాద్యామాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు. ప్రకటనలకు సంబంధించి ఎంసీఎంసీ అనుమతి పొందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డీఆర్ఓ(ఇంచార్జ) పవన్‌కుమార్, సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీం, ఉపకార్య నిర్వహక సమాచార ఇంజనీర్ సిహెచ్. కొండయ్య, ఏఓ సుధాకర్, డిఐఓ శివరాములు, డివైఓ వెంకట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బు,మద్యంతో ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తారు.. ప్రలోభాలకు లొంగకండి

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో 53వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలను వివరిస్తూ బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ ఈ రోజులలో మద్యం ఏరులై పారుతుందని,డబ్బుతో విచ్చలవిడిగా ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తారని వాటన్నింటికి దూరంగా ఉండి ఎలాంటి ప్రలోభాలకు లొంకుండా కేవలం బహుజన రాజ్యమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట రవికుమార్,మండల ఉపాధ్యక్షులు కొర్రె కిరణ్,మండల కోశాధికారి రాము, కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళ్ళా కన్వీనర్ కుమ్మరికుంట శారధ,మెర్గవేన సంపత,స్థానిక గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం చేసిన ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత రెడ్డి



జూలపల్లి,ప్రభాతవార్త :

ఇంటింటా ప్రచారం చేసిన ఎమ్మెల్యే సతీమణి,ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ నిరుపేదల కోసం దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,ఎంపీటీసీ తమ్మడవేణి మల్లేశం,ఉపసర్పంచ్ కొత్త మల్లేష్,రైతు బంధు అధ్యక్షులు విసారపు వేంకటేశం,కుంట రాజేశ్వర్‌రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు కొత్త శ్రీధర్,తేలుకుంట ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్,కరాటే లక్ష్మణ్,ఎక్కిరాల స్వామి,కామ రాజు,సుర ప్రభుదాస్,సుర యోసేపు,కొప్పుల అజిత్,కొప్పుల శ్రీధర్,కొంకటి వెంకటేష్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా బాటలో ఎలిగేడు వైస్ ఎంపీపీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ టీఆర్ఎస్ పార్టీ కి వైసిపి పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులపై పార్టీపై అసంతృప్తితో ఉన్న బుర్ర సర్వసభ్య సమావేశాలకు పార్టీ నాయకులకు దూరంగా ఉంటున్నాడు. తన అనుచరులతో సమావేశమై భవిష్యత్తు కార్యచరణ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## గంజాయి కేసులో ఇద్దరికి రిమాండ్

చొప్పదండి ప్రభాతవార్త:

గంజాయి కేసులో ఇద్దరిని కోర్టు ముందు హాజరుపరిచి రిమాండుకు పంపినట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం ఈనెల 11 న సాయంత్రం మండల పరిధిలోని చాకుంట ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని తనికి చేయగా వారి వద్ద ఒక కిలో డ్రై గంజాయి లభించినట్లు తెలిపారు. వారినివిచారించగా కొలిమికుంట గ్రామానికి చెందిన మాచర్ల అఖిల్, వడ్లూరి శ్రీనివాస్ గా గుర్తించారు. వీరు ఫకీర్‌పేటకు చెందిన కడప వంశీ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకేట్లు చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. డిప్యూటి తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి కోర్టుకు తరలించి, రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

## అభం,శుభం తెలియని మైనర్ బాలికలపై వృద్ధుడి అత్యాచారం

### నిందితుడిని శిక్షించాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

అభం,శుభం తెలియని మైనర్ బాలికలు ముగ్గురిపై వృద్ధుడు అత్యాచారం చేసిన ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శివరాత్రి ముత్తయ్య అనే 65 ఏండ్ల వృద్ధుడు మైనర్ బాలికలను మూడు నెలలుగా స్కూల్ లేని రోజుల్లో డబ్బులు ఇస్తూ బెదిరిస్తూ తమ ఇంటికి తీసుకువెళుతూ అత్యాచారంకు పాల్పడుతున్నాడు.అందులో ఒక బాలికకు రక్తస్రావం కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది.బాలికల తండ్రులు బతుకుదెరువు కోసం బయట దేశం వెళ్లగా,తల్లులు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.పిల్లల కుటుంబ సభ్యులు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నిందుతున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు.

## నూతన డిప్యుటీ తహశీల్దార్‌గా కట్ట పార్థసారథి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల నూతన డిప్యుటీ తహశీల్దార్‌గా కట్ట పార్థసారధి బుధవారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం నుండి డిప్యుటీ తహశీల్దార్‌గా చిగురుమామిడి మండలంనకు బదిలీపై వచ్చినట్లు రెవెన్యు శాఖ తెలిపింది. నూతనంగా వచ్చిన డిప్యుటీ తహశీల్దార్‌ను రెవెన్యు కార్యాలయ సిబ్బంది అభినందించి స్వాగతించారు. గత రెండు నెలలుగా తహశీల్దార్ కార్యాలయంలో డిప్యుటీ తహశీల్దార్ ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. వీరి భర్తీతో శాఖపర సమస్యల పరిష్కారానికి, సేవలకు మార్గం సుగమయం అయింది.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో క్యాన్సర్ పరీక్షల సదుపాయం

### మండల మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పరీక్షల సదుపాయం, స్క్రీనింగ్ పరీక్షలు అందు బాటులో ఉన్నాయని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున క్యాన్సర్‌పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా: రమాదేవి (ఎంబీబీఎస్, జనరల్ మెడిసిన్) గారు పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రథమ దశలో గుర్తించినట్లయితే వారి జీవిత కాలంను పొడిగించిన వారమవుతామని అన్నారు. మనిషి తన జీవితంలో అలవాట్లకు బానిస అవుతున్నారని, మద్యపానం, ధూమపానం, తంబాకు, గుట్కా, జర్దా, జంక్‌ఫుడ్‌తో బాటుగా శారీరక శ్రమ లేకపోవడం మొదలగు వాటి వలన క్యాన్సర్ ఎక్కువ మందిలో వస్తుందని అన్నారు. క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే హాస్పిటల్‌లో అవసరమైన పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చుని, స్క్రీనింగ్ పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాలని ప్రజలకు డా: ధర్మానాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా: సందీప్‌రెడ్డి, డా: కార్తీక్, డా: లక్ష్మీ ప్రసన్న, డా: మాధురి, డా: నిర్మల, సూపర్‌వైజర్లు హాజీబాబా, చంద్రకళ, హేమలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## లక్ష రూపాయల నగదు పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన తనిఖీలో గురువారం లక్ష రూపాయల నగదును పట్టుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. కామారెడ్డి నుండి కరీంనగర్ వెళ్తున్న కెఎ 27ఎం 9264 నంబర్ గల కారును చెక్‌పోస్టు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేయగా, కారులో ఉన్న సయ్యద్ ఖలీమొద్దిన్ వద్ద నుండి లక్ష రూపాయలు పట్టుబడినట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న నగదును జిల్లా ట్రెజరీ కార్యాలయానికి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ శాఖ, పోలీసులు దాడి చేసి 10 లీటర్ల గుడుంబా, 700 లీటర్ల బెల్లం పానకాన్ని, 20 కిలోల బెల్లాన్ని ద్వసం చేశారు. మద్దులపల్లి గ్రామంలో గుడుండా ఆమ్ముతున్నారని సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా మద్దులపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నట్లు గుర్తించామని ఆతనిపై కేసూ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి శ్రీధర్ మాట్లాడుతూ గుడుంబా మండలంలో ఎవరు ఆమ్మినా, తయారు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడిలో ఎక్సైజ్ సిఐ ప్రభాకర్ రెడ్డి, టాస్క్ పోర్స్ సిఐ ఆశోక్, పెగడపల్లి ఎస్ఐ సిఎచ్ సతీష్, సిబ్బంది వెంకట్ రెడ్డి ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల్లో గల గుడుంబా స్థావరాలపై ఈనెలలో ఇప్పటివరకు విస్తృత దాడులు నిర్వహించి 14లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని 1150లీటర్ల బెల్లం పానకం ధ్వంసంచేసి ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ ఇట్టి దాడుల్లో 3 సొసైటీలలో కల్లు శ్యాంపిల్స్ తీసుకున్నామని 18 మందిని 05 మండలాల్లో ముందస్తు బైండోవర్‌లు చేసి బైండోవర్ అయిన వారు మరల పట్టుబడితే ఒక లక్షరూ.ల జరిమానా విధించనున్నట్లు తెలిపా.రు. మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని 5 మండలాల్లోని ప్రజలకు నాటు సారాయి తయారీ, అమ్మకాల గురించి ఎటువంటి వివరాలు, సమాచారం తెలిసిన గాని 8712658826 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram T9/PU31/PU1, Bengal Gram JAKI 9218/JG11, Paddy RNR 15048/BPT 5204 and Groundnut K-6 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website https://indiaseeds.enivida.com from 12.10.2023, 13.00 hrs. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 27.10.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 27.10.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/
Date: 11.10.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# పట్టణంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిజీనియస్, లిటిల్ జీనియస్, కేరళ హైస్కూల్, రైజింగ్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు చక్కగా ముస్తాబై పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ పండుగను అనాధిగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయకమైన పండుగ అన్నారు. భారతదేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన బతుకమ్మ పండగను మన తెలంగాణలోనే ఘనంగా జరుపుకుంటామన్నారు. గునుక పూలు, తంగెడుపూల, బంతి, చేమంతి వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులంతా అత్తగారింటి నుండి అమ్మగారింటికి చేరుకొని 9రోజుల పాటూ బతుకమ్మ ఆటలాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రిని ్సపాల్స్ ఎంఏ.బారీ, సెలీనా వర్గీస్, చౌకి రమేష్, సుధ, కుడేల రాజేంద్రప్రసాద్, కుడేల లిఖిత, తుమ్మనపల్లి సత్యనారాయణ, సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు మమత, రమ్య, దివ్య, మౌనిక, కవిత, లత, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో చనిపోయిన కుటుంబాలకు అండగా నిలువాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

గల్ఫ్ దేశాల్లో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారి కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా నిలువాలని సౌదీ అరేబియా ఎన్నారై శ్రీరాములు జలేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నారై పాలసీని 2014, 2018లో ఆమోదిస్తామని ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చి ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2014 నుండి 34వేల మంది భారతీయులు గల్ఫ్‌లో మరణించారన్నారు. భారతదేశంలో అత్యధిక మరణాలు నమోదు అవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం



ఒకటన్నారు. 2023 ఎన్నికల్లో గల్ఫ్ బాధితుల జీవితాలకు భరోసా ఇచ్చే ఎన్నారై పాలసీకి ఏ పార్టీ అయితే మద్దతు ఇస్తారో ఆ పార్టీకి గల్ఫ్ బాధిత కుటుంబాలు ఓట్లు వేసి గెలుపిస్తామని తెలిపారు.

# బాల్యం ఉన్నతికి బాటలు వేద్దాం

**సీడీపీఓ తిరుమలదేవి**

కోరుట్ల, ప్రభాతవార్త

బాల్యాన్ని బాగా చదివిద్దాం, బాల కార్మికులుగా మారకుండా చూద్దాం, బాల్యం ఉన్నతికి బాటలు వేద్దామని మెట్‌పల్లి సీడీపీఓ తిరుమలదేవి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్యంపై జరిగే వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మికులుగా మారకుండా చూసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కాసుల హేమలత, ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు భూపతి, అంగన్‌వాడీ టీచర్లు చింత అరుణ, వి. ప్రేమలత, సిహెచ్. పుష్పలత, శీలం హిమగిరి, అన్నం లక్ష్మీ, పోతుగంటి పద్మ, రేంజర్ల రాజమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1.5 లక్షల నగదు స్వాధీనం



మల్యాల, ప్రభాత వార్త:

ఎన్నికల నియమావళి మేరకు పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. గురువారం కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం వద్ద పోలీసుల తనిఖీ చేస్తుండగా రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద రూ. 1 లక్ష 50వేల రూపాయల నగదును పట్టుకుని సీజ్ చేసినట్లు మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపారు.

## విద్యాసంస్థలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా ఏర్పాటు చేసిన బతుకమ్మను పాఠశాల నుండి అంగడి బజార్ వరకు నృత్యాలు, పాటలతో ఊరేగింపుగా తీసుకెళ్ళి ఉత్సవాలను నిర్వహించారు.

## ప్రగతి-ప్రజా ఆశీర్వాద్ సభను విజయవంతం చేయాలి

**జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 17న ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన ప్రగతి-ప్రజా ఆశీర్వాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల జడ్పీటీసీ సభ్యులు కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. జన సమీకరణలో భాగంగా గురువారం గంభీరావుపేట మండలం గోరంటాల, రాజేశ్వర్‌రావునగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు సీఎం సభకు సంఘాల వారిగా మద్దతు సమావేశాలు నిర్వహించి తరలిరావాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌కు ఓటువేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఇంట్లోని ఆడపడుచులకు బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కొలుముల అంజమ్మ, పిట్ల పావని, ఎంపీటీసీ అంజిరెడ్డి నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, పిట్ల బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు బాషవేణి సురేందర్, నాయకులు బాల్‌రెడ్డి తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా పీసరి నర్సయ్య

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పీసరి నర్సయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియామకమైరన నర్సయ్య మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు సత్య నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను, ప్రధాని మోదీ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకై తనవంతు కృషి చేస్తానన్నారు.

## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత ఎం-స్టార్ జట్టు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇబ్రహీంపట్నం మండలంలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఈ టోర్నీలో కోరుట్లకు చెందిన ఎం-స్టార్ జట్టు విజయ కేతనం ఎగురవేసింది. ఈ టోర్నీలో 90జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో కోరుట్లకు చెందిన ఎం-స్టార్ జట్టు, మెట్‌పల్లికి చెందిన ఎంసీఏ జట్టులు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఎం-స్టార్ జట్టు విజేతగా నిలువగా కప్‌తో పాటూ రూ. 35వేల నగదు, రన్నర్ జట్టు ఎంసీఏకు రూ. 15వేల నగదు బహుమతులు అందుకున్నారు. ఇట్టి కప్‌ను బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ నేమూరి లతసత్యనారాయణల చేతుల మీదుగా అందుకున్నారు. ఇప్పటి వరకు ఎం-స్టార్ జట్టు 40కప్‌లు సాధించినట్లు జట్టు కెప్టెన్ అబ్దుల్ మోసిన్ తెలిపారు.

## సినీ నిర్మాత దిల్‌రాజ్ కుటుంబానికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణం దిల్‌రాజ్ తండ్రి శ్యాంసుందర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులు వి.నరసింహారెడ్డి, విజయ సింహారెడ్డి, వెంకట రమణరెడ్డిలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

- బిఆర్ఎస్ ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే
- బిఆర్ఎస్ పార్టీ నిజ స్వరూపం ప్రజలు గమనిస్తున్నారు.
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని 9వ వార్డులో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు పట్టుకొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలపై కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్‌కి మద్దతు ఇస్తేనే దళితబంధు, బిసిబంధు, అంటూ ప్రజలను ఊరించిన అధికార పార్టీ నిజరూపం ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో అవన్నీ కూడా ప్రకటనలకే పరిమితం కావడంతో అవన్నీ భ్రమలే అని ప్రజలు గ్రహిస్తున్నారు. బిఆర్ఎస్ అసలు రూపం తేటతెల్లమైందన్నారు. నాలుగున్నరేళ్లుగా బలహీనవర్గాలకు స్వయం ఉపాధి పథకాలకు ఆర్థిక సాయం అందించకుండా చివరి నాలుగు నెలలుగా హడావుడి చేశారన్నారు. హామీల అమలులో వైఫల్యం చెందిన బిఆర్ఎస్ నాయకులకు ప్రజల్లో తిరిగే పరిస్థితి కనబడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుతాయని ఆశిస్తే, అవన్ని కూడా ప్రకటనలకే పరిమితమయ్యాయని ప్రజలు బిఆర్ఎస్ పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో యువకులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది కాంగ్రెస్‌పార్టీ, సామాజిక తెలంగాణ నిర్మాణం దిశలో కాంగ్రెస్‌పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామంటూ హామీ ఇస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు.

## ప్రమాదాలకు నిలయంగా నాగేపల్లి చౌరస్తా

**సెంట్రల్ లైటింగ్ గద్దెను ఢీకొడుతున్న వాహనాదారులు..**

**ఇరుకు రోడ్లతో తరచూ ప్రమాదాలు...**

రామగిరి-ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్, నాగేపల్లి ప్రదాన చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారి రోడ్డు వెడెల్పు తక్కువ ఉండంటం తో తరచూ ప్రమాదాలు జరుగుతూ వావనాదారులు గాయాలపాలౌతు న్నారు. ప్రదాన చౌరస్తా ఇరుకుగా ఉండటంతో సెంట్రల్ లైటింగ్ గద్దెను వాహనాదారులు డీకొడుతున్నారు. హైవే రోడ్ లేకపోవడంతో ప్రదాన రహదారిని ఆక్రమించి షాపులు నిర్మించారు. రోడ్డుకు ఆనుకోని అనుమతి లేని షాపులు కట్టుకోని దాదాపుగా 30 సంవత్సరాల నుండి లక్షల రూపాయలు దుండుకుంటు న్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఆనుకోని ఉన్నటువంటి చిరు వ్యాపారుల దగ్గరినుండి నెలనెలా పైసా వసూలు చేసుకోని సొమ్ముచేసుకుంటున్నారు.

**బస్టాండ్ నిర్మాణంపై పట్టింపు కరువు:**

బేగంపేట ఎక్స్ రోడ్ నాగేపల్లి నుండి మంథని, కాటారం, భూపాల్‌పల్లి జిల్లాకు, ముత్తారం నుండి పరకాల్, వరంగల్ జిల్లాకు, పెద్దపల్లి, కరీంనగర్,



గోదావరిఖని, మంచిర్యాల జిల్లాలకు వెళ్ళాడానికి నాగేపల్లి మీదుగా ప్రయాణం చేయాల్సిందే. అందుకే నిత్యం వేలాది మంది ప్రయానికులు ఈ రహదారి గుండా వెళ్తుంటారు. కాబట్టి ఇక్కడ బస్టాండ్ లేకపోవడంతో ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయానికులు బస్సు వచ్చేవరకు కాసేపు కూర్చుందామ నుకున్నా, ఎండలు కొడుతున్నా, వానలు పడుతున్న ఇక అంతేసంగతులు. బస్టాండ్ ఉండే ప్రాంతంలో అనుమతి లేని షాపులు, మరోవైపు దుమ్ము, దూళితో రోడ్ల పైనే వేచి ఉండాల్సిన పరిస్థితి తప్పడంలేదు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అదికారులు



స్పందించి ప్రయాణికులు పడుతున్న భాధలు దృష్టిలో పెట్టుకోని రోడ్డు వెడెల్పు చేపట్టాలని ప్రదాన రహదారిని ఆక్రమించి అనుమతి లేకుండా నిర్మించిన షాపులను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**సెంట్రల్ లైటింగ్ గద్దెను డీకొడుతున్న వాహనాదారులు:**

ప్రధాన చౌరస్తా వద్ద ఇరుకు రహదారి ఉండడంతోనే సెంట్రల్ లైటింగ్ గద్దెను వాహనాదారులు డీ కొడుతున్నారని, ఆర్ అండ్ బి అదికారులు స్పం దించి ప్రమాదా లను అరికట్టాలని సర్పంచ్ కొండవేణ ఓదెలు కోరారు. తరచు ప్రమాదాలు జరగడం వల్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే మూడుసార్లు సెంట్రల్ లైటింగ్ గద్దెను మరమ్మత్తులు చేశామని అన్నారు. ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసినా రహదారుల వెడెల్పుతోనే ప్రమాదాలను అరికట్టవచ్చని కావునా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లును పరిశీలించిన నాయకులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



ఈ నెల 17 పట్టణంలోని బైపాస్‌లో జరిగే సిఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లును గురువారం సభ స్థలాన్ని శాసనమండలి సభ్యులు ఎల్ రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. సిఎం కేసిఆర్ అశీర్వాద సభకు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, టిఎస్‌పిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య, జిందం చక్రపాణి, బొల్లి రాంమోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో కరస్పాండేంట్ రాజిరెడ్డి అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మను తీరోక పూవుతో పేర్చి అటపాటలను నిర్వహించారు. అనంతరం కరస్పాండేంట్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిపై అవగాహన కల్గియింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిరాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## సూర్య గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తంగేడు పూలతో పాటు పలు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను ఏర్పాటు చేసి పాఠశాల ప్రాంగణంలో పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం సమీపంలోని వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు, రజితరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమీల్ మనమడి పెళ్లికి ఆర్థిక సాయం చేసిన బిజెపి నాయకులు శైలేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన తోపుడు బండిమీద తన హాస్పిటల్ ముందు అరటిపండ్లను అమ్ముకునే మహమ్మద్ జమీల్ తల్లిదండ్రులు లేని అనాథ అయిన వారి మనవడి పెళ్లి ఖర్చు నిమిత్తం ఉదార స్వభావంతో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. ఎడమల శైలేంధర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా గోశిక రాజేశం నియామకం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక రాజేశంను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా గోశిక రాజేశం మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఒక నిబద్ధతగా పనిచేశానని, కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసినందుకుగాను నన్ను గుర్తించి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందుకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ అదే విధంగా విజ్జన్న నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపు కోరకు కృషి చేస్తానని డిసిసి అధికార ప్రతినిధిగా నియమించినందుకు మరోసారి విజ్జన్నకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## డిటిఎఫ్ రాష్ట్ర మహాసభలనువిజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:

మహబూబ్‌నగర్‌లో ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించే డిటిఎఫ్ రాష్ట్ర మహసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి కోరారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య, మండల అద్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు రభీయా భాషిరి, జలపతి, జలీల్, పుష్పలత, సత్యనారాయణ, శారద, వీరేందర్ రెడ్డి, సుధారాణి, కే. శారద, నాగభూషణం, సమత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



దసరా పండుగ సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో, జ్ఞానోదయ కళాశాలలో, నిఖిల్ భరత్ హైస్కూల్, బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్, కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్, శ్రీ చక్ర స్కూల్‌లో తదితర పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల, కళాశాలల ఆవరణలో విద్యార్థినిలు తీరొక్క పూలతో, రంగు రంగుల పూలతో, పలు అలంకరణలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మలను తలపై పెట్టుకుని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ సమీపంలో ఉన్న చెరువుల్లో, కాలువల్లో, పాఠశాల ఆవరణలోని ఏర్పాటు చేసిన నీటి కుంటలలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా విద్యార్థినిలు సంప్రాదాయబద్దంగా తయారై ఉల్లాసంగా, ఉత్సాహంగా బతుకమ్మ సంబురాల్లో పాల్గొనగా పండుగ వాతావరణం నెలకొంది. ఇట్టి సంబురాల్లో కళాశాల, పాఠశాలలయాజమాన్యం ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులో ఆడిపాడి బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు, ఉపసర్పంచ్ రాము మహేష్, బొల్ల సాగర్, కాంగ్రెస్ నాయకులు కోరం నవీన్‌లు బిజెపి, కాంగ్రెస్ పార్టీల సభ్యత్వానికి రాజీనామా చేసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ పార్టీ కండువ కప్పి గురువారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతి పక్ష పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారాని తెలిపారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధియే బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు, కార్యదర్శులు నల్ల తిరుపతిరెడ్డి, గడ్డం రాజరెడ్డి, నాయకులు ముదాం నర్సింలు, డాకూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్డీఒకు వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మొక్కజొన్న కొనుగోలు కే ంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోళ్ళు జరపాలని కోరుతూ పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మొక్కజొన్న కి ్వంటాల్‌కు రూ.2200 ధర పలికిందని ఇప్పుడు 18 నుండి 19 వందల ధర పలుకుతుందని దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. రైతుల అవసరాలను అసరా చేసుకుని దళారులు రోజురోజుకు ధర తగ్గించి రైతులకు తీవ్ర నష్టం చేకూరుస్తునా ్నరాని ప్రభుత్వం తక్షణమే స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కంతి ప్రమోద్, అలిశెట్టి మోహన్, పుస్తెం మహేంధర్, కంతి సంజీవ్, కంతి సురేష్, రమేష్, గుండేటి శశి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో గా బాధ్యతలు చేపట్టిన బాపు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాల యం నందు ఎంపిడివోగా నూతన బాధ్యతలను బావు చేప ట్టారు. ఎంపిడివో గా పనిచేసిన పల్లవి బదిలీ కాగా వారి స్ధానంలో తొర్రూరు మండలంలో ఎంపిడివోగా పనిచేసిన బావు గురువారం కమలాపూర్ ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రమేష్, కార్యాలయ సిబ్బంది

# నేడు వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో ప్రధాని, ఎంపిలకు బిజెపి కృతజ్ఞత సభ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పసుపు రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన ప్రధాని మోడీ, ఎంపి అర్వింద్ ధర్మపురిలకు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో నేడు కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాజీ బిసి కమీషన్ బోర్డు మెంబర్ తల్లోజి ఆచారి, ఇందూరు ఎంపి, పసుపుబోర్డు కార్యసాదకులు అర్వింద్ ధర్మపురి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, ప్రభారి రమణిలు, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణలు హాజరుకానున్నట్లు తెలిపారు.

# బీఎస్పీ ద్వారానే ఉన్నతమైన భవిష్యత్తు

**జిల్లా అధ్యక్షులు వరదవెల్లి స్వామిగౌడ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ ద్వారానే బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా బీఎస్పీ అధ్యక్షులు వరదవెల్లి స్వామిగౌడ్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్య బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా ఏకమై బహుజన రాజ్యాన్ని సాధించేవరకు ఎడతెరపి లేకుండా కృషి చేయాలని కోరారు. ఇబహుజన్ సమాజ్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, నియోజకవర్గ మహిళ కన్వీనర్ మానపల్లి సుధా నాయకులు పర్శరాములు, లక్ష్మి, కరికే సతీష్, రామవరపు లక్ష్మి దాసరి నిరంజన్, సుక్క వెంకటేష్, బిక్షపతి, శంకర్, గ్యార మహేష్, సంజీవ్, గ్యార స్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో ఈ నెల 17న ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మోతే రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జనసమీకరణకై గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి సభను విజయవంతం చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయులుగౌడ్, నాయకులు కమ్మరి రాజరాం, ఎల్లాగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని మరియు పూలను ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ ప్రాంతంలో వెయ్యి సంవత్సరాల క్రితం చోళుల కాలం నుండి పండుగను జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకుని విద్యార్థుల కోలాటాలు, నృత్యాలు పలువురిని అలరించాయి. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి

**- కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షులు కనుమల్ల రాజశేఖర్**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాదించడంతో పాటు బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి సాధ్యమౌతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు కనుమల్ల రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రూపోందించిన ఆరు గ్యారంటీలను క్షేత్ర స్థాయిలో గడప గడపకు తీసుకెళ్తామని ఈ ఆరు గ్యారంటీలు ప్రజలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని దీనితో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు చొప్పదండి అసెంబ్లి స్థానం కాంగ్రెస్ పార్టీ బారీ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని అన్నారు. రెండు పర్యాయాలు పరిపాలించిన ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అన్నారు. కాంగ్రెస్ అదిష్టానం రూపోందించిన మ్యానిఫెస్టోతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# తెలంగాణ రైతాంగాన్ని దగా చేసిన కేసీఆర్ సర్కార్

**- టిపిసీసీ ఉప అధ్యక్షులు చింతకుంట విజయరమణారావు**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రజలను రైతాంగాన్ని నట్టేట ముంచిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్, రాయపేట గ్రామంలో గురువారం పాదయా యాత్రలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించిన చింతకుంట విజయరమణారావు లక్ష్మీపూర్, రాయపేట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం అని ఇసుక, చెరువులు మట్టి దోచుకోవడం, భూముల కబ్జాలు మరియు అవినీతిలో మొదటి వరుసలో ఉంటాడు అని మండిపడ్డారు. తాలు, తరుగు పేరిట రైతుల వద్ద కటింగ్‌ను అరికట్టకుండా, మిల్లర్లతో కుమ్మక్కై రైతులందరిని నిలువు దోపిడి చేసిన స్థానిక ఎమ్మెల్యే దాసరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, బిజేపి ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాన్నున రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొన్న తుక్కగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ గ్యారెంటీ పథకాలు ప్రకటించారు. - మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళా సోదరీమణులకు ప్రతి నెలా రూ.2500 అందిస్తాం, ఉచిత బస్సు ప్రయాణం, 500రూ కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటలు రూ.500 బోనస్ అందించి ప్రతి రైతుకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పైన చెప్పి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువకులు, తదితరలు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు కుటుంబానికి పలువురి పరామర్శ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పాత్రికేయుడు శ్రీమన్ తల్లి గంగవ్వ గురువారం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ విలేకరి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అంతేకాకుండా చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం కూడా పరామర్శించి ఆమె ఆకస్మాత్తు మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు.

## కేరళ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో కేరళ స్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా కేరళ స్కూల్ చైర్మన్ బాబు నంబియర్, కరస్పాండెంట్ లతికా మాట్లాడుతూ.... తెలంగాణ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరు అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులందరూ ఘనంగా జరుపుకునే ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్నారులు తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ కొలాటాలు వేస్తూ ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. రుద్రంగి మండల ప్రజలకు, కేరళ స్కూల్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## గులాబీ గూటికి గుర్రం

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇంటింటా ప్రచారంలో మల్లారెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాలపల్లె గ్రామంలో రెడ్డి కమ్యూనిటీ హాల్ దేవస్థానానికి ధూప దీప నైవేద్యానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు కృసి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమటిరెడ్డి, కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్, వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్యతో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లెక్కచేయక పట్టుదలతో సాధించిన అగ్నిమాపక ఎస్సై ఉద్యోగం

గంగాధర ప్రభాతవార్త:



పేదరికం లెక్కచేయక కుటుంబ సమస్యలను అదిగమించి అడ్డంకులు వచ్చిన లెక్క చేయక పట్టుదలతో చదివి అగ్నిమాపక ఎస్సై ఉద్యోగం సాధించి ప్రశంసలందుకున్న కొత్తకొండ వెంకటేష్ వివరాల్లోకి వెళితే లక్ష్మిదేవిపల్లి గ్రామానికి చెందిన కొత్తకొండ వెంకటేష్ తల్లిదండ్రులు లచ్చయ్య లచ్చమ్మ దంపతులకు పుట్టినబిడ్డ. పేదరికం ఉన్నప్పటికి చిన్నప్పటి నుండి స్థానిక పాఠశాల నరేంద్ర విద్యాలయంలో పదవ తరగతి వరకు చదివి అత్యున్నత స్థాయి మార్కులు సాధించి 2011 సంవత్సరంలో నాటి కరీంనగర్ కలెక్టర్ స్మిత సబర్వాల్‌తో ప్రశంసలు పొందారు. ట్రిపుల్ ఐటి బాసరాలో బిటెక్ మెకానికల్‌గా చేరి మెకానికల్ ఇంజనీరుగా చదివాడు. కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల పోస్టల్ శాఖ ఉద్యోగంలో చేరాడు. తదనంతరం అంతటితో ఆగకుండా గ్రూపులకు పరీక్షలు సైతం ప్రిపేర్ అవుతూ అగ్నిమాపక ఎస్సై ఉద్యోగానికి పరీక్ష రాసి ఉద్యోగం సాధించాడు. ఉత్తమ లక్ష్యంతో చదివితే ఏదైనా సాధించవచ్చనే నిదర్శనంతో అందరికి అదర్శంగా నిలిచాడు. మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు చదువు చెప్పిన గురువులు ప్రత్యేకంగా అభినందించారు.

## అభివృద్ధిని చూసి ఓటేయండి

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి**

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు గత పాలకుల పాలనలో 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం లాలపల్లి, బురహాన్‌మియాపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అభివృద్ధి చేయని నాయకులు ఎన్నో కల్లబొల్లి మాటలు చెబుతారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. దేశములో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని మరోసారి అధికారంలోకి వస్తే ఇంకా ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, సర్పంచులు మాడ కొండల్‌రెడ్డి, కొండాయాలతో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల వార్త

## బీఆర్ఎస్ పార్టీతో అన్ని వర్గాల అభివృద్ధి

కోనరావుపేట, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్ అన్నారు. గురువారం కోనరావుపేట కేంద్రంతోపాటు బావుసాయిపేట గ్రామంలో యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించి, ఈ ప్రాంత అభివృద్ధి పాటు పడాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందనీ, వేములవాడ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిని చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించుకుంటేనే, అన్ని వర్గాల అభివృద్ధి చెందడంతో పాటు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో దూసుకపోతదని అన్నారు. అభ్యర్థి గెలుపు కోసం యువకులు సైనికుల్లా పని చేసి, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంగసాని రమణారెడ్డి, చంద్రకాంత్, శ్రీపాల్, శివతేజరావు, రాకేష్‌యాదవ్, బాబు, షాదుల్లా, వేణు, గణేష్, దేవరాజు, మల్లేశం, వినయ్, వెంకటేష్, కర్ణాకర్, నీరాజ్, నవీన్, యూసుఫ్‌లతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామ బిజెపికి చెందిన నక్క అనిల్ గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గ ఇంచార్జీ, యువ నాయకుడు మేడిపల్లి సత్యం నాయకత్వంలో పార్టీని ముందుకు నడిపించి, అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, యూత్ వైస్ ప్రెసిడెంట్ సాయి పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



పట్టణంలోని మా స్టర్ మైండ్స్ పాఠ శాల ప్రధానో పా ధ్యాయిడు శ్యాం అధ్వర్యంలో ముం దస్తు బతుకమ్మ సంబరాలు నిర్వ హించారు. విద్యా ర్థులు, ఉపాద్యా యిరాలు బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ అటపాట పాడినారు. తెలంగాణ సంస్కృతిక విద్యార్థులకు తెలిసే విధంగా సంబరాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయిరాలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, దళిత బంధు ఇవ్వడంతో ఎమ్మెల్యే దాసరికి చిత్తశుద్ధి లేదు

- కుల సంఘాలపై ఉన్న ప్రేమ పాత్రికేయులపై లేదు - జర్నలిస్టులకు ఎన్నోమార్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అడిగిన జవాబు చెప్పని ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే దాసరికి నియోజక వర్గంలోని జర్నలిస్టులందరం తగిన గుణ పాఠం చెబుతాం
- ఈ నెల 30న తొలి రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి - తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, దళిత బంధు ఇవ్వడంతో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర తొలి మహాసభ ఈ నెల 30న హైదరాబాద్ కేంద్రంలో జరుగుతుందని, జిల్లాలోని దళిత జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జర్నలిస్టులకు సంబంధించిన ఇంటి స్థలాలు ఇప్పించడంలో దళిత జర్నలిస్టులకు, దళిత బంధు పథకం ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం అయ్యారని అన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టుల సంఘాలు, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌తో పాటు అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక మార్లు ఎమ్మెల్యే దాసరికి విన్నవించడం జరిగిందని, ఎప్పుడూ కూడా ఇంటి స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వలేదని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో కుల సంఘాల వృత్తుల వారికి కమ్యూనిటీ హాల్ భవనాలకు 30 గుంటల చొప్పున భూమి ఇస్తామని, మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకు వెళ్లారని, అనేక మార్లు అడిగిన జర్నలిస్టులకు మాత్రం ఇంటి స్థలాలు ఇవ్వాలనే అంశంపై మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో విఫలం చెందారని విమర్శించారు. జర్నలిస్టుల పట్ల, దళితుల పట్ల చిన్న చూపు చూస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పాలని నియోజక వర్గంలోని వివిధ పత్రికలు, టివి ఛానల్‌లో పని చేస్తున్న దళిత జర్నలిస్టులు, మిగతా జర్నలిస్టులు అందరూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని, ఎన్నికల్లో మరోసారి గెలవకుండా కృషి చేయాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కన్నం చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, నాయకులు కన్నూరి అంజి, బెజ్జాల ప్రభాకర్, బందెల శ్రీనివాస్, వంశీ, ఊసనపల్లి సాహుకుమార్, తాళ్లపల్లి రాజేందర్, ఇరువురాల రాజ్‌కుమార్, సంకే రాజ్, దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జయ దుర్గా దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం - పాల్గొననున్న మంత్రి కొప్పుల దంపతులు
- భక్తులు పాల్గొనాలని వేద పండితుల పిలుపు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పట్టణంలోని జవహర్ నగర్ ఏరియాలోని శ్రీశ్రీశ్రీ జయ దుర్గా దేవి ఆలయంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని వేద పండితులు శ్రీ రాంభట్ల శివ శర్మ, రమేష్, భార్గవ శర్మ తెలిపారు. గడిచిన దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలో రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన సతీమణి స్నేహలత దంపతులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు.

# చెక్ పోస్టులలో పటిష్టంగా తనిఖీలు చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో సిబ్బంది కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ వాహనాలను తనిఖీని నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి సూచించారు. గురువారం మొగ్దూంపూర్, ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సిపితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోకి ఎటువంటి అనుమతులు లేకుండా నగదు, ఏ ఇతర వస్తూవులు ప్రవేశించకుండ పరిశీలించాలని సూచించారు. చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు పరిశీలించాలని, చెక్ పోస్టుల వద్ద ఎన్నికల ప్రవర్తన నియావళికి సంబంధించిన వివరాలను తెలిపేలా బ్యానర్లను ఏర్పాటు చేయలన్నారు. తనిఖీ చేసే వాహనాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం చెక్ పోస్టులలో నిర్వహిస్తున్న రిజీస్టర్లను పరిశీలించి, వాహనాలు తనిఖీ చేశారు. చెక్ పోస్టులలో కేటాయించిన సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, ఎసిపి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పర్వదినం బతుకమ్మని పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తంగేడు, గునుగు, గుమ్మడి, పుట్టుకుచ్చులు వంటి రకరకాల పూవులతో విద్యార్థినులు, ఉపాధ్యాయినీలు సృజనాత్మకంగా రకరకాల బతుకమ్మలను పేర్చారు. పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, విద్యార్థినులు, ఉపాధ్యాయినీలు సంప్రదాయ దస్తులు ధరించి బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో, దాండీయా, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రకృతిని అందాన్ని చేకూర్చే రకరకాల పూవులతో బతుకమ్మలని అలంకరించి మనందరి బతుకులు బాగుండాలని ఆనందంతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దమని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ విశిష్టత, జరుపుకునే తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# పోలింగ్ కేంద్ద్రాలలో ఓటర్లకు సిబ్బందికి మౌళిక వసతులు కల్పించాలి

- అదనపు కలెక్టర్, డిప్యూటి ఎన్నికల అధికారిణి బిఎస్ లత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్, డిప్యూటి ఎన్నికల అధికారిణి బిఎస్ లత అన్నారు. గురువారం రోజున ఐడివోసిలోని తన చాంబర్ నుండి ఆర్డీవోలు పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తహాశీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్‌లో జరుగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, రేలింగ్స్, ఫర్నిచర్ వంటి సౌకర్యాలపై ఆయా మండల తహాశీల్దార్లతో సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండే విధంగా ఆయా ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులకు ర్యాంపుల ఏర్పాట్లను తప్పనిసరిగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా వివరాలను పరిశీలించి స్విచ్ బోర్డులను, ఫ్యాన్లు నడిచే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని, లేని యెడల అవసరమైన మరమ్మత్తులు చేయించాలని జిల్లా విద్యా శాఖ అధికారని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మరుగుదొడ్లు లేని పోలింగ్ కేంద్రాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలను సజావుగా, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల తహాశీల్దార్లు పోలింగ్ కేంద్రాలలోని వసతులను పరిశీలించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఆయా ఇంజనీరింగ్ అదికారులు సకాలంలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్సులో ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పాలన అందించేది కాంగ్రెస్ పార్టీయే

- ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్న తెలంగాణ ప్రజలు
- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు - మచ్చుపేటలో గ్యారెంటీలపై బహిరంగ సభ



**ముత్తారం, ప్రభాతవార్త:** స్వచ్ఛమైన పాలన అందించేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాని ్న గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రజలకు వివరించేందుకు మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గ్యారెంటీ కార్డులో ప్రకటించిన 6 హామీలతోపాటు డిక్లరేషన్లను అమలు చేస్తామని ఆయన అన్నారు. గ్యారెంటీ కార్డులతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఎల్లంపల్లి నుంచి గుండారం రిజర్వాయర్‌కు పైప్ లైన్ వేసి, అటు గుండారం ఆయ కట్టుకు, ఇటు ముత్తారం మండలానికి 2 టిఎంసి నీరు అందించి, ముత్తారం సస్యశ్యామలంగా తీర్చిద్దానని అన్నారు. కెసిఆర్ అవినీతి పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు హామీలకే పరిమితం అయ్యాయని, పాలన పూర్తి భ్రష్టు పట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంథని నియోజక వర్గంతోపాటు, ముత్తారంలో అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో కస్తూరి బా గాంధీ, జూనియర్ కళాశాల లాంటి వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని, మంథని నియోజక వర్గానికి మెడికల్ కాలేజీని తీసుకు వస్తానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించి, పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. విద్యా భరోసా కార్డు ద్వారా 5లక్షల రూపాయల సౌకర్యాన్ని కల్పిస్తామని, అంతర్జాతీయ స్థాయిలో ఫ్రీఎడ్యూకేషన్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు చాలా ఆదరణ ఉంటుందని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. రైతులకు వరి పంట క్వింటాల్‌కు 500 బోనస్‌తోపాటు ఎకరాకు 15వేల రూపాయల రైతు బంధు, కౌలు రైతుకు 15వేల రూపాయల చొప్పున, రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల మహిళకు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. 50 రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మంపల్లి, పారుపల్లి, కేశనపల్లి, మంథని, రంగయ్యపల్లి, అడవీ శ్రీరాంపూర్ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ నాయకులు దుండే రాజేందర్, గోవిందుల ఆనంద్, మచ్చుపేట మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, కోల విజయ్ గౌడ్, గాదం శ్రీనివాస్, అర్సం రవీందర్, బగ్గని మొగిలి, చిలువేరి లక్ష్మణ్, కన్నూరి బాపు, చెలుకల జితేందర్ యాదవ్ తదితరులున్నారు.



# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ఎంపిక




**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల మరియు పీజీ కళాశాలకు చెందిన బి.కామ్(సీ.ఏ) డిగ్రీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని కుమారి, కనక్ ముందడా ఢిల్లీ పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే వీక్షించెందుకు ఆహ్వానాన్ని అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి బుధవారం జరిగిన అభినందన సమావేశంలో వెల్లడించారు. మంత్రవాహిని స్వచ్ఛంద సంస్థ ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన సీటిజెన్ యూత్ పార్లమెంట్ ఈనెల 8,9,10వ తేదీలలో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్, జూబ్లీహిల్స్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. 18 నుండి 40 సంవత్సరాలలోపు తెలంగాణ యువతను ఆన్లైన్ ఇంటర్వ్యూల ద్వారా నిర్వహించగా 185 మంది యువత ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈనెల 10వ గవర్నర్ తమిళసై ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మూడు రోజులలో జరిగిన కార్యక్రమ విజేతలను ప్రకటించగా అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని కుమారి కనక్ ముందడా గెలుపొందగా మొత్తం 20 మంది విజేతలను 2024 ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ఆహ్వానించారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సమావేశంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



# మాటల్లో అభివృద్ధి కాదు చేతల్లో చూపిస్తాం

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటివరకు పాలక ప్రభుత్వాలు మాటల్లో అభివృద్ధి చూపించారే కానీ ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెందారని, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంతో చేతల్లో చూపిస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గంలో మూడుసార్లు గెలుపొందిన గంగుల కమలాకర్ నియోజకవర్గాన్ని ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని, తన కుటుంబానికి, తన అనుచరులకు మాత్రమే పెద్ద ఎత్తున్న మేలు చేశారన్నారు. కరీంనగర్‌ను డల్లాస్ చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. స్మార్ట్ సిటీ పేరుతో కాంట్రాక్టు, కాంట్రాక్టర్ల నుండి వందల కోట్లు వెనకేసుకున్నారని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్య తమకు తెలుసని 40 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉంటున్నానని తనను గెలిపిస్తే ప్రజలు కోరుకున్న అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, టియుసిసి జిల్లా అధ్యక్షుడు కురువెల్లి శంకర్, పులిమాట సంతోష్‌కుమార్, బెక్కెంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ సంబరాలను ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తయారు చేసిన బతుకమ్మలతో అలరించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ వేషధారణలతో, వైవిధ్యమైన బతుకమ్మ పాటలతో, మంచి మంచి నృత్యాలతో అలరించారు. తెలంగాణ పూల పండుగ అయిన బతుకమ్మ 9 రూపాలను కూలంకషంగా ఆటపాటల రూపంలో విద్యార్థులు వివరించారు. దుర్గామాత అవతారాలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా రమణారావు, విజయలక్ష్మి తెలంగాణ ప్రజానికానికి ఎంతో ముఖ్యమైన పండుగ బతుకమ్మ అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆకాం క్షించారు. బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాలల కోఆర్డినేటర్స్ పి.రాంమ్మోహన్‌రావు, సరోజ, దీపిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నుండి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంకు సంబంధించిన బీఎస్పీ నాయకులు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉత్తర తెలంగాణ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రాంతీయ కార్యాలయం కరీంనగర్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు అంబటి జోజిరెడ్డి నాయకత్వంలో, బూత్కూరు కాంత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకురాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చొప్పదండి నియోజకవర్గం బిఎస్పి నుండి కొలిపాక వెంకటస్వామి, దాసరి రాజు, మహేష్, దాసరి మహేష్, మానేళ ప్రవీణ్, మేక మల్లయ్య, నెల్లి మహేష్, కుమారి అనూష, గజ్జల కృష్ణ, చెరుకు జనార్ధన్, ప్రవీణ్ మురళీ తదితరులు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. వివిధ మండలాల నుండి చేరారు. నియోజకవర్గంలోని రామడుగు చొప్పదండి బోయినపల్లి మండలాలకు చెందిన నాయకులలు చేరారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, ఫోర్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు కురువల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భగవతిలో బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని భగవతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పరీక్షలను ముగించుకున్న విద్యార్థులు సరదాగా సంబరాలను నిర్వహించుకున్నారు. రకరకాల పూలను సేకరించి తరగతులవారీగా విద్యార్థులు బతుకమ్మలను పేరుస్తూ పాఠశాల యాజమాన్యం బి.రమణారావు, బి.విజయలక్ష్మిల ఆధ్వర్యంలో కార్యక్రమాలను కొనసాగించారు. పూల బతుకమ్మలతో పాటు, నవ విధాల బతుకమ్మలను కూడా ఎంతో సృజనాత్మకంగా తయారు చేసారు. చాక్లెట్ బతుకమ్మ, కూరగాయల బతుకమ్మ, గరిక బతుకమ్మ, పండ్ల బతుకమ్మ మొదలైనవి ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి దీప ప్రజ్వలనతో ప్రారంభించగా, విద్యార్థులు తమ నృత్యగానంతో అలరింపజేశారు. బతుకమ్మ పాటలతో, ఆటలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో హుషారుగా ఆటలడారు. జమ్మిచెట్టు, పాలపిట్ట గొప్పతనం గురించి వివరించే మహాభారత ఘట్టం కూడా నాటకం రూపంలో ప్రదర్శించారు. అనంతరం కరెస్పాండంట్ బి.విజయలక్ష్మి బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

## జాన్సన్ గ్లోబల్, కోరా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముందస్తున్నటువంటి బతుకమ్మ పండుగను జాన్సన్ గ్లోబల్, కోరా పాఠశాలల నందు ఘనంగా బతుకమ్మ సంబరానలు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు కూడా అత్యంత వైభవంగా పండుగను ఆటపాటలతోనే కాకుండా కోలాటాలతో ఉత్సాహంగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్స్ మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం బతుకమ్మ, దసరా పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

## పారమిత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ ఉత్సవాలలో ప్రముఖ గైనకాలజిస్ట్ విజయలక్ష్మి, రజని, పారమిత విద్యార్థుల తల్లులు స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి వివిధ రకాల పాటలతో నృత్యాలు చేస్తూ అమ్మవారిని కొలిచిన వైనం అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ అని, ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు మాట్లాడుతూ.. వివిధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం చాలా గొప్పదని అన్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొన్న తల్లుల్లకు బతుకమ్మ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుఖసంతోషాలతో, ఆయురాగోగ్యాలతో ఉండాలని ఆకాంక్షింఆరు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ విజయలక్ష్మి, రజని పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, శైలజ, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, కవితప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బ్లూ బెల్స్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ పాఠశాల ప్రాంగణం అంతా మామిడి, బంతిపూల భారణాలతో అందంగా అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహరి రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బంధాలకు అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకతిని ఆరాదించచే అతి పెద్ద పండుగ అని, తొమ్మిది రోజుల పాటు ఆడిపాడి గౌరి దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పండుగ అని బతుకమ్మ పండుగ, విజయ దశమి విశిష్టతను అందరికి తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మలు పేర్చి విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# హుజూరాబాద్‌లో ఈ నెల14న వరల్డ్‌కప్ లైవ్ క్రికెట్ మ్యాచ్..

**ఐదు మండలాల పరిధిలో ఐదు చోట్ల 70ఎంఎం స్క్రీన్‌ల ఏర్పాటు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా ఈ నెల 5వ తేదిన వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ పోటీలు ప్రారంభం కాగా, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చిన్ననాటి నుండి క్రికెట్ అభిమాని, ఆ మక్కువతోనే క్రికెట్ ఆటగాడిగా, ఉమ్మడి ఆనాటి ఆంధ్ర రాష్ట్రం నుండి ఐపిఎల్ మ్యాచ్ ఆడి, కీర్తి కిరిటాలు అందుకున్న పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని క్రికెట్ అభిమానులకు ముఖ్యంగా యువతకు బోనస్‌గా వ్యయ ప్రయసాలకు ఓర్చి, 5 మండలాల పరిధిలో క్రికెట్ మ్యాచ్ తిలకించడానికి 70ఎంఎం స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 14 శనివారం రోజున ప్రపంచ వరల్డ్ క్రికెట్ మ్యాచ్ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదబాద్‌లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ ఇరు దేశాల ఆటగాళ్ల మధ్యన ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ని, నియోజకవర్గంలోని యువత, మరింత ఆసక్తి కరంగా అహ్మదబాద్ స్టేడియంలో ప్రత్యేక్షంగా చూసిన మాదిరిగానే జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో, హుజురాబాద్ ప్రభుత్వ కళాశాల మైదానంలో, వీణవంక పాఠశాల మైదానంలో, ఇల్లందకుంట రాములోరి టెంపుల్ సమీపంలో, కమలాపూర్ లోని గూడురు రహదారంలో ఉన్న ఎంజెపి స్కూల్ మైదానంలో 5 చోట్ల అతిపెద్ద స్క్రీన్‌లు ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని యువత, క్రిడాభిమానులు చూసే విధంగా ఏర్పాట్లు జరిగి పోతున్నాయి. ఈ ప్రత్యేక్ష క్రికెట్ మ్యాచ్ చూసేం దుకు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో ప్రచారం వైరల్ అవుతున్నాయి. మొన్న కొద్ది రోజుల క్రితం తెలంగాణ ప్రాంత ఇతివృత్తాన్ని తెలియజెప్పిన " బలగం " సినిమాను ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా స్కీన్‌లు ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రజలు చూసిన విషయం విధితమే. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న శాసనసభ సాధారణ ఎన్నికల వేళ ప్రధాన పార్టీ అయిన బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి యువతను ఆకర్షించడం కొరకు వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌ను 5మండలాల పరిధిలో పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేసి స్క్రీన్‌ల ద్వారా చూపించడం ఎలక్షన్ కమిటీ పరిధిలోకి రాదా అంటూ పలు రాజకీయ పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉన్న ఈ సమయంలో అలా ఖర్చుపెట్టే లెక్కల్లోకి వస్తుందా..? అంటూ బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి పార్టీలకు చెందిన నేతలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని 5మండలాల పరిధిలో 20-30 వేల మంది వరకు యువత ప్రత్యేక్ష క్రికెట్ చూసేందుకు ఏర్పాట్లు జరిగిపోయాయి. అంశంపై ప్రభాతవార్త కౌశిక్‌రెడ్డిని ప్రశ్నించగా నేను క్రికెట్ ఆటగాన్ని అంతకుమించిన క్రికెట్ ఆట అబిమానిని అంతగొప్ప ఆటను మన ప్రాంత యువతను ప్రత్యేక్షంగా చూపించడం వల్ల ఏ రాజకీయ పార్టీకి గాని, మరెవ్వరికి గానీ ఎలాంటి నష్టం లేదు. వినోదబరితంగా యువత మానసిక ఉల్లాసాన్ని పొందుతారే తప్ప ఆ మ్యాచ్‌లో మధ్య మధ్యన హుజురాబాద్ నియోజకవర్గంలో పలన పార్టీకి, పలాన గుర్తుకు ఓటు వెయ్యమని అడగడమో.. చెప్పడమో.. ఎలాంటి ఉండవని దీనిపై రాద్దంతో అవసరం లేదని యువత మాసిక ఉల్లాసమే తనకు ముఖ్య అన్నారు.

# హుజూరాబాద్ వార్త



## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన పలు కుల సంఘాల గ్రామ శాఖ అధ్యక్షులు గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దోమలకుంట సర్పంచ్ బాలసాని నిహారిక శ్రీనివాస్ అధ్వర్యంలో కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం అధ్యక్షులు తోట్ల శంకర్, ఎస్సీ సంఘం అధ్యక్షులు బాలె దుర్గయ్య, ఒడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగేని ఎల్లయ్య మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిజిపిఏ నూతన కార్యవర్గం నియామకం

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల విద్యాలయాలలో మన పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పిద్దామని టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిజిపిఏ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లల విద్య, వైద్య, ఆరోగ్య, మౌళిక వసతుల నిర్మాణం కొరకై ముందడుగు వేస్తు వస్తున్న టిజిపిఏ సంఘం బలోపేతం చేస్తూ గురుకులాల్లో చదువుకునే మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి సామాజిక సేవా రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం, గురుకులాల అధికారుల అనుబంధంతో ముందుకు వస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా కమీటీలు వేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్రకార్యవర్గ సభ్యులు దాసారపు సదానందం, గుండెల్లి రాజు ను తీసుకోవడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా జీడి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా దూడపాక శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నగునూరి చందు, ప్రధాన కార్యదర్శిగా కొండి సత్యనారాయణ, పెద్దపల్లి జిలాన అధ్యక్షులుగా శిలుముల సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా కురుమ లింగమూర్తి లు నియమితులైయ్యారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కమీటీలలో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, జనరల్ గురుకులాలల పేరెంట్స్ కు టిజిపిఏలో సముచిత స్థానం కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దారా మధు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణబ్యాంక్ మర్రిపల్లిగూడేం శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారి నర్సింహ మాట్లాడుతూ మహిళలు పొదుపు ఋణాలను సకాలంలో చెల్లించాలని, పంట ఋణాలను సంవత్సరం లోపు విధిగా రెన్యువల్ చేసుకోవాలని, ప్రధానమంత్రి సురక్షాయోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజన వంటి భీమా పథకాలను అమలు చేసుకోవాలన్నారు. ఏటిఎం వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అలాగే గూగుల్‌పే, ఫోన్‌పే, పేటిఎం తదితర సౌకర్యాల ద్వారా వినియోగదారులు బ్యాంక్ సేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది రవి, సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి, నల్ల లింగారెడ్డి, నన్నెబోయిన రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

జమ్మికుంట, ప్రభాత వార్త:




సమాజ సేవలో వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అన్నారు. గురువారం జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు సుమారు 12వేల రూపాయల విలువైన ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం మాట్లాడుతూ ప్రకృతి సేవ విద్యాసేవ కార్యక్రమంలో భాగంగా గతంలో ఆబాది జమ్మికుంట లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సమయంలో అక్కడి అధ్యాపక బృందం వాసవి క్లబ్ తరపున ఒక ప్రింటర్ ను ఇప్పించండి అని వారు అడగగా దానికి స్పందించిన వాసవి క్లబ్ సభ్యులు విరాళాలు సేకరించి గురువారం వారికి అందించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్ సభ్యులు మేము అడగ్గానే స్పందించి వారికి తోచిన విధంగా సహయ సహకారాలు అందించి ఆర్థిక సహాయం చేసినందుకు వాసవి క్లబ్ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయితు రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, రీజనల్ చైర్మన్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జోనల్ చైర్మన్ గంప సురేందర్, మాజీ అధ్యక్షులు సుధాకర్ లతో పాటు తదితర ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని శివాలయం (బొమ్మల గుడి) వద్ద ఈనెల 14 నుండి ప్రారంభం అవుతున్న వేడుకల ఏర్పాట్లను బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈనెల 14న శనివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పట్టణ ఆడపడుచులతో బొమ్మల గుడి శివాలయం వద్ద బతుకమ్మ పండుగ వేడుకలలో పాల్గొననున్నారని చైర్మన్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆడపడుచులందరూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తో కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ మద్ది లావణ్య, దిడ్డి రాము, ముసిపట్ల తిరుపతి రెడ్డి, బోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పైడిపల్లి అయోధ్య

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి అయోధ్య గౌడ్ ను తెలంగాణ బిసి ప్రజా సంఘం వ్యవస్థాపధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు. తెలంగాణ బిసి ప్రజా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ బుధవారం పైడిపల్లి అయోధ్య గౌడ్ కు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అయోధ్య గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ బిసి ప్రజా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ ఆదేశాలను పాటించి సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.

# బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక విఠల్ నగర్ 13వ డివిజన్‌కు చెందిన విఠల్ నగర్ క్లబ్ ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ దండే మహేందర్, ఆటో డ్రైవర్లు గరిగ రవి, ఇంజపురి రాజన్న, బొడ్డు మల్లయ్య, తాని తిరుపతిలు కార్పొరేటర్ రాకం లత దామోదర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా 43వ డివిజన్‌కు చెందిన వ్యాపారి బొల్లు శ్రీనివాస్, మెతుకు దేవరాజ్ ఆధ్వర్యంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని అన్నారు. దండే మహేందర్‌ను 13వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్యే



నియమించారు. కార్యక్రమంలో నారాయణదాసు మారుతి, గాజులట రమేష్ తదితరులున్నారు.

# ఓసిపి 3 కృషి భవన్ ఈపి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ డిమాండ్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 కృషి భవన్ ఈపి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిబి జికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఓసిపి 3ని ఆయన సందర్శించి, కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ 100 టి పార్కింగ్ యార్డ్‌లో నీటి సదుపాయం కల్పించాలని, గ్లాస్ క్లీనింగ్ కోసం సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని తెలిపారు. టెంపర్ క్యాబిన్ల క్లీనింగ్ కొరకై వాక్యూమ్ క్లీనర్స్ లేకపోవడం వల్ల క్యాబిన్ పరిశుభ్రంగా లేక కార్మికులు ఇబ్బందులు ఎర్కొంటున్నారని, రోడ్ల మరమ్మత్తు త్వరగా పూర్తి చేయాలని, డ్రిల్ యంత్రాల క్యాబిన్ బీడింగ్ సక్రమంగా లేకపోవడం వలన క్యాబిన్‌లోకి దుమ్ము రావడం జరుగుతుందని, వెంటనే రిపేర్ చేయించాలని, ఫ్రీ ఫేస్ బర్మ ఏర్పాటు చేయాలని, డ్రిల్ హోల్స్‌పై క్యాప్స్ ఏర్పాటు చేయాలని, డ్రిల్ క్యాబిన్ మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోవడం వలన క్యాబిన్ వైబ్రేషన్‌కు గురవుతుందని, దీని వల్ల ఆపరేటర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిటూసి ప్రమోషన్ వెంటనే కల్పించాలని, బి గ్రేడ్ ప్రమోషన్ లెటర్స్ వెంటనే ఇప్పించాలని అన్నారు. సమస్యపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కరించే విధంగాకృషి చేస్తామని కార్మికులకు హామీ



ఇచ్చారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్, నాయకులు కస్తూరి గణేష్, గజ్జి ఓదెలు, ఎలకపల్లి సదయ్య, కల్లూరి రాజయ్య, కూర తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, మహిపతి సతీష్, సదానందం, అరకల రవీందర్, ఆకుల రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, మామిడి తిరుపతి, రిలే ఏ రిలే డి కార్మికులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న కారు పార్టీ

**- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**

**- మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

**- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో కారు పార్టీ ఖాళీ అవుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గాజుల సతీష్, వార్డు సభ్యులు ఉప్పరి రవీందర్, వాసు, సుంచు సారయ్య, కనుకుంట్ల అనిల్, ఆకుల రాము, ఆకుల అజయ్, గుర్రాల సందీప్, ఆకుల శంకర్, అంకం రాజు, గాజుల రామస్వామి, సుంచు తిరుపతి, భూతగడ్డ కుమార్, గాజుల అశోక్, అనిల్, ప్రశాంత్, శ్రీనివాస్, మేడిపల్లి సంపత్, కాల్వల శంకర్, కల్లెపల్లి అజయ్, గాజుల గట్టయ్య, పులిపాక దేవ దానము, నూనె అంజయ్య, చేగొండ కొమురయ్యతోపాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పెద్దపల్లిమాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు గురువారం పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ అవలంబిస్తున్న దుర్మార్గపు, నిరంకుశ పాలనను, పెద్దపల్లి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నియంత పాలనకు చరమ గీతం పాడేందుకు కాంగ్రెస్ అన్ని విధాలుగా సిద్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కెజిబివిలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మంలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో ఒక వద్ద చేర్చి బతుకమ్మ వేడుకలను ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలతో ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి కమలతోపాటు ఉపాధ్యాయినీలు రాధిక, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లి అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షులుగా బూడిద శేఖర్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా బూడిద శేఖర్, ఉపాధ్యక్షులుగా మంథని కుమార్, ప్రధాన కార్యదర్శిగా మంథని పెద్ది కుమార్, కార్యదర్శి కందికొండ సంతోష్, కోశాధికారిగా మంథని దిలీప్, సలహాదారులుగా మర్రి బానేష్, తాండ్ర మధూకర్ దాసారపు ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షులు తాండ్ర మధూకర్, మాజీ ఉపాధ్యక్షులు మంథని సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో యూత్ సభ్యులు మంథని రాజు, నక్క సాగర్, బూడిద మహేష్, మంథని నాని, బూడిద అజయ్, మంథని వంశీ, మంథని గని కుమార్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రెస్క్యూ పర్సన్స్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

**- టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగేణిలో రెస్క్యూ సిబ్బంది సేవలు ఎంతో విలువైనవని, ప్రమాదాలు జరిగినప్పుడు అత్యంత సాహసోపేతంగా విధులు నిర్వర్తించచి ఎంతో మందిని కాపాడారని, అలాంటి రెస్క్యూ పర్సన్స్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌ను ఆయన సందర్శించి, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవెన్సులను, అత్యంత ప్రతిభ కనబరిచిన మెంబర్స్‌కు ప్రయోజనం చేకూర్చే విధంగా కృషిచేస్తామని అన్నారు. అన్ని ఏరియాలలో రెస్క్యూ సిబ్బందికి ప్రత్యేకమైన క్వార్టర్లు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని, త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడుతామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శిగా సోక్కుల ప్రవీణ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శిగా సోక్కుల ప్రవీణ్ నియమి తుల య్యారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈమేరకు గురు వారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. రామ గుండం నియోజక వర్గంలో పార్టీ అభ్యున్నతికి, గెలుపు కోసం కృషి చేయాలని ఆయనకు ఎమ్మెల్యే సూచించారు.

## చందుర్తి డిప్యూటీ తహశీల్దార్‌గా శ్రీలత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి డిప్యూటీ తహశీల్దర్‌గా కె.శ్రీలత గురువారం బాధ్యతలు చేపట్టారు. శంకరపట్నం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీలత చందుర్తికి పదోన్నతిపై వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అన్ని వేళలా సేవలందిస్తామని అన్నారు. అలాగే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా కరీంనగర్ కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ చందుర్తికి బదిలీపై వచ్చి ఆర్ఐగా గురువారం బాధ్యతలు చేపట్టారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బంగ్లాస్ ఏరియాలో బతుకమ్మ సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బతుకమ్మ, దసరా వేడుకల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాలో లేడీస్ క్లబ్ సభ్యులు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి కల్యాణి శ్రీనివాస్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా బతుకమ్మను పేర్చారు. జిఎంల సతీమణులు సవితా మనోహర్, విజయ వెంకటేశ్వర్లు, మాలతి , జయ సాంబయ్య, పద్మ వెంక టేశ్వర్లు, ప్రియ కెవి రావు, ఎల్.జయని సుధాకర్, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, తార, రమ, శ్రీవాణి, హేమ, కల్యాణి తదితరులున్నారు.

# ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

**- చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



ఆశీర్వదించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండలం నారాయణపూర్ చర్లపల్లి ఎన్ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2004 ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 108 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, పెన్షన్, రుణమాఫీ, వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. 2014 లోఅధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పథకాలనే కాపి కోట్టి తనవిగా ప్రచారం చేసుకుంటుందన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ, నిరుద్యోగభృతి, వంటి హామీలను సిఎం కెసిఆర్ మర్చిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను ఏఐసిసి అధినేత్రి సోనియగాంధీ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, బుర్గ గంగన్న, చిప్ప చక్రపాణి, బత్తిని సత్యనారాయణ, ముత్యం శంకర్, సుద్దాల రాజశేఖర్ రెడ్డి, యుగ్నేష్, రాజేశం, శ్రీదర్, మధు, రామ్, నవీన్, వీరేశం, అశోక్, తిరుపతి, నాగేందర్, మల్లేశం, తదితరులు పాల్గోన్నారు.

# వీణాధరిలో బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల అవరణను మామిడి తోరణాలతో ముస్తాబు చేసి పాఠశాల విద్యార్థులు సంప్రాదాయ దుస్తులను ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరిమాతను పూజించి, బతుకమ్మ ఆటను ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ, సిమ తబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మహేందర్, మదుసుదన్, సత్యనారాయణ రెడ్డి, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ గౌడ్

రామడుగు ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పంజాల శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యంకు శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## సాంప్రదాయాలను భవితారానికి అందించాలి

చొప్పదండి ప్రభాతవార్త:




అనాది నుండి వస్తున్న సాంస్కృతి సంప్రదాయాలను బావితరాలకు అందించాలని మండల పరిదిలోని భూపాలపట్నం సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో విద్యార్థులతో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బతుకమ్మ పండగ తెలంగాణ విశిష్టతను ప్రపంచానికి చాటుతుందని అన్నారు. ఈ ఆచారాలను విద్యార్థి దశలోనే ఈ విద్యార్థులకు అందిస్తే బావితరాలకు వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కుర్మచలం రత్నాకర్, సిస్టర్స్ మార్తా, విజయశ్రీ, లిల్లి, గౌతమి, పద్మ, కరుణ, శైలజ, భాగ్యలక్ష్మి, రజిత, పలువురు తల్లిదండ్రులు బోధనేతర సిబ్బంది పాల్గోన్నారు.

## విన్నర్స్ పాఠశాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియాం పాఠశాలలో గురువారం ముందస్తుగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక నిదర్శనం బతుకమ్మ

**- సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండగకు ప్రత్యేక విశిష్టత ఉందని తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా బతుకమ్మ నిలుస్తుందని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డిఅన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. పూర్వికులు మనకు అందించిన ప్రకృతితో మమేకామైన పండగ బతుకమ్మగా పేరు పొందిందని అన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి నీటిలో కలపడం వల్ల చెరువుల్లోని నీరు శుద్ధి అవుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం పండగలోని విశిష్టతను తెలుసుకుని అందులో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, వాగొడ్డు రామన్నపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకం ఏర్పడేలా చేసి ఈ ఎన్నికలలో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. నాయకులు ఒక నిర్ధిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ప్రజలతో మమేకమై వారిని పార్టీకి దగ్గర చేసి పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని టాకీస్ ఏరియా పాఠశాల కమలాపూర్ లో ముందస్తు సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా కమలాపూర్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులందరూ వివిధ రకాల పూలను సేకరించి పాఠశాలలో అందమైన బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులందరూ పాఠశాల ఆవరణలో వారు తయారు చేసిన బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి బతుకమ్మ చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ఎంతో ఆనందంగా ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు బతుకమ్మ పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొని పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడబ్ల్యూసి పవన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, కాంతయ్య, సిహెచ్ మమత, రవి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమొత్తల పోదుపును సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



తపాల శాఖ అందిస్తున్న చిన్నమొత్తల పోదుపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తపాల ఏజెంట్ల సంఘం అద్యక్షులు తాటికొండ రమాదేవి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు తపాలశాఖ వారోత్సవాల సందర్భంగా పోస్టల్ సిబ్బంది సమక్షంలో రిక్కరింగ్ డిపాజిట్ ద్వారా నెలనెల డబ్బులు చిన్నమొత్తల పోదుపును చేసుకుని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించాలని పిలుపునిస్తూ పోస్టుమాస్టర్ రమేష్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు తాళ్ల రాజశేఖర్, షేక్ ఇమామ్ ఆలీ, నలుమాచు వీరేశం, సుధాకర్, తిరుపతి, లవణ్‌కుమార్, సంతోష్, పలువురు ఖాతాదారులు పాల్గోన్నారు.

వేములవాడ వార్త

# కెసిఆర్ ఆదేశాలతో పోటీ చేస్తున్న

**- ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపితే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**- చెక్కపల్లి ఆత్మీయ సమ్మేళనంలో చల్మెడ**





వేములవాడ, ప్రభాతవార్త.

కెసిఆర్ ఆదేశాలతో వేములవాడ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపిస్తే వేములవాడ నియోజక వర్గాన్ని తెలటంగాణకే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. మాయ మాటలు చెబుతూ ప్రజల్లోకి వస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దని, వాళ్లను నమ్మి ఓట్లేస్తే గోసపడటం గ్యారెంటీ అని అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ రూరల్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి అధ్యక్షతన చెక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నర్సింహ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే మరొక్క మారు బిఆర్ఎస్ పార్టీకే అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రతీ ఒక్కరూ ఆలోచించి ఓటు వేసి, ఐదేండ్ల పాటు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం లక్ష్మీ నర్సింహ రావు మాట్లాడుతూ ఎలాంటి లక్ష్యం, ఆశయం లేకుండా కేవలం ఆశతో ముందుకు వస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దని, ఒక్కసారి మోసపోతే ఐదేండ్లు గోసపడతామని అన్నారు. ఎలాంటి గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని, మోసపూరిత వాగ్ధానాలతో, అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, గత 60 ఏళ్లలో చేయని పనులు ఇప్పుడు ఎలా చేస్తారని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఇప్పటికే వేములవాడ నియోజక వర్గం సస్యశ్యామలంగా మారిందని, ఈనాడు సాగునీరు, తాగునీరు ఎలాంటి ఇబ్బంది లేదని, సిఎం కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది బంగారు తెలంగాణాగా మారుతుందని, వేములవాడ నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇస్తే మూడేళ్లలో వేములవాడ రూరల్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న చల్మెడ ముందుగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి మహిళా సోదరీమణులు పూల వర్షం కురిపిస్తుండగా, డప్పు చప్పుళ్లు, జై తెలంగాణ నినాదాల మధ్య స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి చల్మెడ పాదయాత్రగా వెళ్లి సమావేశ స్థలానికి చేరుకున్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బిజెపి, బిఎస్పీ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, వృద్ధులు సుమారు 150మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జడ్పి చైర్ పర్సన్ అరుణ, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నర్సింహ రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపిపి బండ మల్లేశం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లుతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఎంసి డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు గావించారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పల బీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. లింగార్చనలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొని తరించారు.

# చందుర్తి మండలంలో చెన్నమనేని సుడిగాలి పర్యటన

**- బాధిత కుటుంబాలకు పరామర్శ**

చందుర్తి, ప్రభాతవార్త.

బిజెపి నాయకులు, ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు చందుర్తి మండలంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వికాస్ రావు ఇప్పటికే తన కార్యచరణను రూపొందించారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబుకు గుండె శస్త్ర చికిత్స జరుగగా, ఆయనను పరామర్శించారు. కిష్టంపేట గ్రామంలో ఇటీవల చేతిని కొల్పోయిన ఉగిలే జలంధర్‌ను, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తల్లి మరణించగా ఓదార్చారు. చందుర్తిలో ఇటీవల మరణించిన దినాకర్ కుటుంబాన్ని, తిప్పని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మల్యాలలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి నాయకులు పత్తిపాక శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న జక్కని రాజేశం, తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రామిడి మోహన్ కుటుంబాన్ని, నాగేపల్లి చంద్రయ్య కుటుంబాన్ని, ఆసిరెడ్డిపల్లె



గ్రామంలో అనారోగ్యంతో ఉన్న బొజ్జ పెంటయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త స్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాకేష్, ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. వికాస్ రావు మండలంలో కాన్వాయ్‌తో పర్యటన చేయడం ప్రాధాన్తయ సంతరించుకుంది.

# చందుర్తి మండలంలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి లింగంపేట గ్రామంలో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ మన తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మకు వాడే వివిధ రకాలైన పువ్వుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బతుకమ్మ ఆడుతూ, పాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగళి కవిత, బీరెల్లి రస్మిత, కర్లభవానీ, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి ప్రాథమిక పాఠశాలలో, లింగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో, బండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, అమృతలాల్, ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై సమావేశం జరిగింది. దేశ వ్యాప్తంగా బొగ్గు గనులు, లోహ గనులకు సంబంధించిన రెస్క్యూ జట్లకు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రతిష్టాత్మక పోటీలకు సింగరేణి కాలరీస్ మరోమారు అతిథ్యం ఇవ్వనుంది. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డిఎంఆర్ఎస్ ధన్బాద్ శ్యాం మిశ్రా, డిఎంఎస్ రీజియన్ 1 హైదరాబాద్ ఉమేష్ ఎం సావర్కర్, డిఎంఎస్ హెచ్‌ఆర్ 2 ఎన్.నాగేశ్వర్ రావు, డిఎంఎస్ మెకానికల్ బైసరే, డిఎంఎస్ ఓహెచ్ డాక్టర్ జార్జ్ జాన్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 3 జానేశ్వర్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 2 వెంకన్న బానోతు, డిడిఎంఎస్ నెల్లూర్ కె.అప్పల నాయుడు, డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 1 సనత్ కుమార్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 2 ప్రేమ్‌కుమార్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 1 కమలేశ్‌కుమార్ వర్మ పాల్గొన్నారు. 18 కంపెనీలకు చెందిన 28 టీములు పాల్గొంటాయని, ఈనాటి సమావేశానికి 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొని, వారి వారి సందేహాలను, సూచనలను వివరించారు. ఈ సమావేశంలో జిఎం సేఫ్టీ జి.గురవయ్య, ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, జిఎం రెసూ ్య ఎస్.వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి గని ప్రాజెక్ట అధికారి శ్రీనివాస్ రెడ్డి, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సూపరింటెండెంట్ మాధవ రావు, దేశ వ్యాప్తంగా రెస్క్యూ పోటీలలో పాల్గొనే సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

## శివాలయాన్ని దర్శించుకున్న జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కమార్ ఆధ్వర్యంలో గురువారం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్, దట్నూర్ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అంతకుముందు స్థానిక శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చే స్తా నని, దళితులకు మూడు ఎకరాల భూమిని ఇసా ్తనని, ఇంటికో ఉద్యోగం ఇస్తా మని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి అట్టి హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ విస్మ రించారని, ధర్మపురి దేవస్థానాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తామని, వెంటనే 5 వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందని, ఇప్పటి వరకు ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చు చేశారో మంత్రి చెప్పాలని, ఒక మంత్రి హోదాలో ఉన్న కొప్పుల ఈశ్వర్ చిల్వాకోడూర్, దట్నూర్ గ్రామాల్లో ఎంతమందికి డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టి ఇచ్చారో ఎంతమంది అర్హులైన పేద దళిత కుటుంబాలకు దళితబంధు ఇచ్చారో చెప్పాలని, మిల్లర్ల చేతిలో ఈ ప్రాంత రైతాంగం దోపిడికి గురవుతున్న మంత్రి కనీసం స్పందించలేదని, కాళేశ్వరం లింక్ 2 కింద



మూడు పంటలు పండే వందలాది ఎకరాల సాగు భూమిని అధికారులను, పోలీసులను పెట్టి రైతును భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి లాక్కుంటే కొప్పుల ఈశ్వర్ అట్టి విషయం మీద ఎందుకు మాట్లాడలేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అందులో మంత్రికి ఎంత వాట ఉందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ హాయంలో రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురి చెయ్యకుండా వడ్లను కొనుగోలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ హాయంలో పార్టీలకు అతీతంగా ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 5 వందలకే సిలిండర్, రైతులకు క్వింటాళుకు అదనంగా 500 రూపాయల సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, ప్రతి మహిళకు చేయూత కింద 4 వేల రూపాయల ఆర్థిక సహాయం, రేషన్‌కార్డులను పంపిణీ నిరంతరంగా కొ నసాగింపు, వంటి ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తుందని తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచ్‌చిర్ర గంగాధర్, సర్పంచ్, రేవెళ్ల సత్యనారా యణ, సర్పంచ్ తిరుపతిరెడ్డి రా జ్యలక్ష్మి, ఉపసర్పంచ్ వెంక టేష్, ఉప సర్పంచ్ శ్రీధర్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, టౌన్ అధ్యక్షులు మహేష్, లక్ష్మిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి ,ము జ్జు, అశోక్, ములకల శ్రీనివాస్, తడగొండ విజ య్, శేఖర్, రమేష్, జాన్, గంగారాం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వాణి విద్యాలయం హైస్కూల్‌లో విద్యార్థుల బతుకమ్మ సంబురాలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో వాణి విద్యాలయం హైస్కూల్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అనంత రెడ్డి, పిల్లి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు అని అన్నారు. తెలంగాణ ఆడ పడుచులందరూ ఘనంగా జరుపుకునే ఎంగిలి పూల బతుకమ్మ పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ వేములవాడ ప్రజలకు, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అక్టోబర్ 16 నుంచి ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అక్టోబర్ 16 నుంచి ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 26 వరకు నిర్వహిస్తుందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పెద్దపల్లి సెంటర్‌లో ఎస్ఎస్‌సి పరీక్షలకు 184 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు పెద్దపల్లి సెంటర్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలకు 322 మంది విద్యార్థులు, మొత్తం జిల్లాలో ఓపెన్ పరీక్షలకు 506 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు సంబంధిత అధ్యయన కేంద్రానికి వెళ్లి హాల్ టికెట్ పొంది తప్పనిసరిగా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద గురువారం ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా డబ్బులు వాహనాల ద్వారా తరలిస్తారన్న క్రమంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాకుండా అనుమానితుల నుంచి వివరాలను సేకరించారు. వాహనాలు పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని ఆయన సూచించారు. డబ్బులు తీసుకెళ్లే క్రమంలో దానికి సంబంధించిన రశీదు ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, సిబ్బంది రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

బైపాస్‌రోడ్డులోని తపోవన్ హైస్కూల్లో గురువారం ముందస్తు బతుకమ్మ ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ పేరుతో జరిగే ఈ ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులు ఉదయాన్నే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను స్వయంగా పేర్చి పూలను పూలతో పూజించారు. తదుపరి ఆడిపాడి ఊరేగింపుగా వెళ్లి మోత శివారులోని చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోష కులు పాల్గొన్నారు.

## దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నవదుర్గా సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్స వ కార్యక్రమాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేసిన నవదుర్గా సేవా సమితి సభ్యులు

## రక్తదానం చేసిన యువకుడు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన పి.కావ్య అనే అమ్మాయికి ప్లేట్‌లేట్స్ తగ్గడంతో పరిస్థితి విషమంగా ఉండడం వల్ల డాక్టర్ సంజయ్‌కుమార్ ఫోన్ చేయడం వల్ల గోపు రాజేష్ ఓ పాజిటివ్ ప్లేట్‌లేట్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కటారి వంశీరావు భారతపు రమేష్, తుకుంట్ల సుమన్‌రావు, చిట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులు డాక్టర్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగారం గ్రామంలో దళితుల ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :



దళితబంధు పథకంకు అర్హులను పక్కనపెట్టి, అనర్హులను ఎంపిక చేశారంటూ మండలంలోని నాగారం గ్రామంలో దళితులు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనర్హులను జాబితా నుండి తొలగించి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఒక్కరికే రూ.10 లక్షలు ఇవ్వకుండా 10 మంది లబ్దిదారులకు రూ.1 లక్ష చొప్పున అందిస్తే చాలా పేద కుటుంబాలకు లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, అనర్హులకు పంపిణీ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ సతీమణి రాధిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 18,17వ వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలను వివరిస్తూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సతీమణి రాధికసంజయ్. మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మౌళిక సదుపాయాలు కల్పించామని, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాలని అన్నారు. వెంట కౌన్సిలర్‌లు చుక్క నవీన్, సిరికొండ పద్మసింగరావు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ు, యువకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి

## 7వ రోజు విజయవంతమైన ప్రజా దీవెన యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.


ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజలకు పిలుపుని చ్చారు. రామగుండం నియో జక వర్గంలో మక్కాన్‌సింగ్ చేపట్టిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా 7వ రోజు గురువారం నాడు మున్సిపల్ ఏరియా ్రలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రకటించే పథకాలు కేవలం నోటి మాటకేనని, ఏ ఒక్క హామీ కూడా పేద కుటుంబానికి పూర్తి స్థాయిలో చేరలేదని, పేదల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ అధ్యక్షులు జక్కుల రాజేందర్, 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో, 40వ డివిజన్ అధ్యక్షులు దూళి కట్ట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజ్‌ఠాకూర్‌కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత ప్రజలకు



అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనను రామగుండం శాసన సభ్యునిగా గెలిపించచాలని, ఈ ప్రాంత సమస్యలను అసెంబ్లీలో గలమెత్తి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ నోటిఫికేషన్ లేక యువకులు నిరుద్యోగులుగా మారారని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా ఉన్న ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, సింగరేణి ఓసిపిలలో స్థాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని మాయ మాటలు చెబుతున్నారని, పూర్తిగా ఏ ఒక్క డివిజన్ కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదని, రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 11 కోట్ల రూపా యలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకు రాలేదని అన్నారు. ఈ ప్రాంత వనరులను దోచుకోవడానికి మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, బిఆర్ ఎస్‌కు బుద్ధి చెప్పాలని కో రారు. రానున్న కాం గ్రెస్ ప్ర భుత్వంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు 10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతీ మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు రుణ మాఫీ చేస్తామని, రేషన్ షాపులో 9 రకాల వస్తువులను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మహిళా విభాగం, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిప్పారపు శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిప్పారపు శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా తిప్పారపు శ్రీనివాస్ నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, నియమించిన కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్‌కు, సహకరించిన సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవి, సనా ఫక్రుద్దీన్, ముస్తాఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, సింహాచలంకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థల వివాదంలో కోర్టు విచారణలో ఉండగా, అక్రమంగా నిర్మించిన గోడను గురువారం రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులుకూల్చివేశారు. నగర పాలక సంస్థ 26వ డివిజన్ మార్కండేయకాలనీ శివాలయం సమీపంలో ఖాళీ స్థలం వివాదం హైకోర్టు విచారణలో ఉండగానే కొందరు వ్యక్తులు అక్రమంగా గోడ నిర్మిస్తున్నారని నగర పాలక సంస్థ కమీషనర్ దృష్టికి రావడంతో తగు చర్యల నిమిత్తం ఆయన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ ఆదేశాలతో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి తిరుపతమ్మ సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.



## శుభోదయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబురాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు బతుకమ్మ పండుగ సంబురాల్లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ బతుకమ్మ వేడుకలకు మున్సిపల్‌చైర్ పర్సన్ జిందం కళ హాజరై మండల ప్రజలకు, విద్యార్థులకు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శుభోదయ పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ గంప సుధాకర్, పిఈటి అజయ్ కుమార్, అనిల్, సుజాత, కళావతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఔదార్యం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన 6, 7వ తరగతి చదువుతున్న రేగుల గౌతం, రేగుల వంశీలు నిరుపేద విద్యార్థులు కావటంతో అదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు హరి కృష్ణ రెడ్డి నిరుపేద విద్యార్థులకు దసరా పండుగకు గాను నూతన దుస్తులను అందజేశారు. తండ్రి చనిపోయి, తల్లి అనారోగ్యానికి గురై రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద విద్యార్థులకు సాయం అందించడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.

# మంథని వార్త

## ప్రయాణికులకు ఆర్టీసీ పండుగ ఆఫర్

మంథని - ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకుని ఈనెల 21 నుండి 23వ తేదీల్లో అదేవిధంగా 28 నుండి 30వ తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి రూ.11లక్షల విలువైన బహుమతులను అందుకోవాలని మంథని ఆర్టీసీ డిఎం రాజశేఖరం తెలిపారు. ఈనెల 21 నుండి 24, 28నుండి 30వ తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించు వారు తమ ప్రయాణం పూర్తి అయిన తరువాత టికెట్ వెనుక పేరు ఫోన్ నంబర్ రాసి ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులో టికెట్లు వేయాలని ఆయన తెలిపారు. లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి రూ. 11లక్షల విలువైన బహుమతులు ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అందుకుంటారని ఆయన తెలిపారు. దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 040- 69440000,7382846352 నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

## కాకతీయస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



దసరాపండగను దృష్టిలో పెట్టుకుని ఈనెల 13నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఉండటంతో గురువారం పట్ట ణంలోని కాకతీయస్కూల్లోలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు వి ద్యార్థినీలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి కోలాటాలను ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్దపండుగ అయిన బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకుంటారని ఈ పండుగ ద్వార మన సంస్కృతి, సంప్రదాయం కాపాడుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి సత్తుపిండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి,శ్రావణ్‌రెడ్డి, స్రవంతి మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుకు కలెక్టర్ స్పందన

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలో ఇటీవల వరదలతో మానేరు గోదావరి నదులతో తీర ప్రాంతాల్లోని పంటపొలాల్లోకి వరదనీరు వచ్చి పంటపొలాల్లో ఇసుకమేటలు వేయటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురందర్‌రెడ్డి మంథనిలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు గురువారం ఆయనకు లేఖను కలెక్టర్ కార్యాలయం నుండి అందింది. ఈనెల 10న జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం గనులు భూగర్భ శాఖ అధికారులతో నిర్వహించి ఇసుక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాల్లో పంటపొలాల్లో ఏర్పడ్డ ఇసుక మేటలపైన సమగ్ర నివేదిక తీసుకుంటారని నిబంధనల మేరకు చర్యలు తీసుకుని ఫిర్యాదుదారుడు సురేందర్‌రెడ్డి వివరించటం జరుగుతుందని ఈమేరకు ఆయన కు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి లేఖను పంపించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ మూడవ కేంద్రంలో చిన్నారులకు గుర ువారం జన్మదిన వేడుకలను నిర్వహించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయరాలు అనిత ఆధ్వర్యంలో చిన్నారులకు జన్మదిన వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు సరోజన, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

# రెవెన్యూ,పోలీస్ అధికారుల లీలలు..?

- టీఏస్ ఎక్సెల్, టీవీఎస్ అపాచీలకు ఇసుక పర్మిషన్లు
- ట్రాక్టర్ల పేరిట కాకుండా ద్విచక్ర వాహనాల పేరిట అనుమతులు
- అడ్డదారులకు తెరలేపిన ఇసుక వ్యాపారులు
- వత్తాసు పలుకుతున్న అధికారులు - పరోక్షంగా ఇసుక రవాణాకు ప్రోత్సహం









**కోనరావుపేట,ప్రభాతవార్త:** కుల,ఆదాయ,నివాస ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లితే, సవ లక్ష ప్రశ్నలు వేసి, ఆ కాగితం లేదు.. ఈ కాగితం లేదు.. అంటూ రోజుల కొద్ది కార్యాలయం చుట్టూ రెవెన్యూ అధికారులు తిప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. అదే అధికారులు మండలంలో ఇసుక రవాణా పర్మిషన్‌కు వెళ్లితే ట్రాక్టర్,ఆటో, మోటర్ సైకిల్, ద్విచక్రవాహనం లేక సైకిల్ అనే కోణంలో పరిశీలించకుండా గుడ్డిగా ఇతర గ్రామాల్లో ఉండే ద్విచక్ర వాహనాల పై ఇసుక రవాణా తీసుకువెళ్లెందుకు పర్మిషన్ ఇస్తున్నారు. ఇది కాస్త వింతగా అనిపించిన, విస్తూ గొలిపే నిజాలకు రెవెన్యూ అధికారులు తెరలేపుతున్నారు.కొంత కాలంగా సాగుతున్న ఈ దందాకు పోలీస్‌ల తనిఖీల్లో బయటపడింది. దానికి సంబంధించిన వివరాల ఇలా ఉన్నాయి. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు సంబంధించిన ట్రాక్టర్ టీఎస్ 23 టీ 7547 గల నెంబర్ పై కనగర్తి నుంచి నిజామాద్‌కు ఇసుక రవాణ చేస్తున్నాడు. కాగా ఇదే ట్రాక్టర్




నిజామాబాద్‌లో ఇసుక పోయకుండా మల్కాపేటకు వెళ్లుతుండగా, అనుమానం వచ్చిన పోలీస్‌లు ఆపి తనిఖీ చేశారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన అనుమతి పత్రంలో వేరే నెంబర్‌లు, ఇసుక తీసుకవెళ్లె ట్రాక్టర్ నెంబర్ ఉండడంతో రవాణా శాఖ యాప్‌లో చూసే సరికి విస్తూ పోయే నిజాలు బయట పడ్డాయి. రెవెన్యూ అధికారులు జారీ చేసిన అనుమతి పత్రంలో హుజురాబాద్‌లో రామపురంకు చెందిన చీకోటి రాజుకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ ఏపీ15 ఏవీ 7172, అదేవిధంగా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్‌కు చెందిన మ్యాక రమాకాంత్ టీవీఎస్ అప్పాచీ ఏపీ 15 ఏవీ 7173 అనే నెంబర్ ఇసుక తీసుకవెళ్లెందుకు పర్మిషన్ ఇచ్చారు. దీంతో వెంటనే పోలీస్‌లు ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కానీ ఇక్కడ మరో మలుపు తిరిగింది.

**పట్టుకున్న ట్రాక్టర్‌కు కాకుండా మరో ట్రాక్టర్ పై పోలీస్‌ల కేసు:** రెవెన్యూ అధికారులు తప్పుడు పర్మిషన్ ఇస్తే, పోలీస్‌లు కూడా ఇసుక వ్యాపారికి మద్దతుగా నిలిచారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ పై కాకుండా మరో ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు సమాచారం. హెల్మెట్ పెట్టుకోలేదనీ, డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఫైన్‌లు వేసే పోలీస్‌లు అక్రమంగా ఇసుక రవాణా చేయడమే కాకుండా, తప్పుడు అనుమతి పత్రాలతో ఇసుక వ్యాపారం చేస్తున్న వ్యక్తిని కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలోనే ఈ వ్యాపారి ఇసుక రవాణా చేస్తున్నాడని, తహసీల్దార్ ఎదుట బ్లైండోవర్ చేయడంతో పాటు రూ. లక్ష ఫైన్ కూడా వేశారు. బుధవారం తనను పోలీస్‌లు వేధిస్తున్నారని, వాటర్ ట్యాంక్ ఎక్కి నానా హంగామా చేసిన ఘటన తెలిసిందే. అలాంటి వ్యక్తిని కాపాడేందుకు ఓ పోలీస్ అధికారి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. పట్టుకున్న ట్రాక్టర్ టీఎస్ 23 టీ 7547 నెంబర్ కాకుండా మరో ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 3 టీ 8430 నెంబర్ పై కేసు నమోదు చేయడం పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇలా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన పోలీస్, రెవెన్యూ అధికారులే ఇసుక వ్యాపారులకు అండగా నిలవడం పై మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈవిషయమై తహసీల్దార్ విజయ్ ప్రకాశ్‌రావును వివరణ కోరగా నెంబర్ తీసుకవస్తే పర్మిషన్ ఇస్తాం కానీ, ఆది ఏ బండి నెంబర్ చూడమన్నారు. పర్మిషన్ మాత్రమే మేము ఇస్తామని, ఎలాంటి బండికి పర్మిషన్ ఇస్తామనేది మా బాధ్యత కాదన్నారు. తహసీల్దార్ ఇచ్చిన వివరణ పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ ఘటన పై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చొప్పదండి ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కోడ్ నియామ నిబంధనలో భాగంగా జిల్లా కలెక్టర్ గోపి మండల పరిధిలోని ఆర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఈ దారిగుండా వెళ్లె వాహనాలను క్షుణ్ణంగా తనికిలు చేయాలని వారిని ఆదేశించారు. మద్యం, డబ్బు, ఎన్నికల సమయంలో తరలిస్తారని పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కమీషనర్ సుబ్బారాయుడు, సిప గోపతి రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## 14న బతుకమ్మ సంబరాలలో పాల్గొననున్న ఎమ్మెల్సీ కవిత



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నికల వేళ.. అసలే ఆపై ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల ఆటలు ప్రారంభం. ఈ నెల 14 శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హుజురాబాద్ నియోజకవర్గంలో అదే రోజు ప్రారంభమయ్యే వేడుకలకు హజరుకానున్నట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు. ఎంగిలపూల బతుకమ్మ రోజున వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటుకు చేసిన సభకు హజరై సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని శివాలయం దగ్గర మహిళలతో కలిసి ఆరు గంటలకు బతుకమ్మ వేడుకలకు పాల్గొంటారని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. కవిత రాక సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి




**కరీంనగర్, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 127 ఏ సెక్షన్ ప్రకారం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి పలు రాజకీయ పార్టీలవారు, పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని, వారి తరపువారు గాని ఎన్నికలకు సంబంధించిన గోడపత్రికలు(పోస్టర్లు), కరపత్రాల ముద్రణ విషయంలో విధిగా వాటిపై కనిపించే రీతిలో ప్రచురణకర్త(పబ్లిషర్) పేరు, ముద్రణ (ప్రెస్(ప్రింటర్) పేరు విధిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ముద్రించిన, కరపత్రముల సంఖ్య తెలపకుండా ఎలాంటి పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ప్రచార సామాగ్రిని ఎలాంటి పరిస్థితులలో ముద్రించరాదని ఆయన తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన పిదప మాత్రమే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి వెంట పబ్లిషర్ ఇచ్చిన డిక్లరేషన్ కాపీని జతచేసి జిల్లా ఎన్నికల అధికారికి, రిటర్నింగ్ అధికారులకు సమర్పించవలెనని ఆయన అన్నారు. ముద్రించిన కరపత్రాలు, పోస్టర్లు ఇతర ప్రచార సామాగ్రిని నిర్దేశించిన సంఖ్యకు మించి జీరాక్సులు తీయడం, పలు పత్రాలుగా సంఖ్య పెంచి పంపిణీకి వినియోగించినచో, ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లుగా భావించి ఆరు నెలలు జైలు శిక్ష, రెండు వేలు జరిమానా లేదా, రెండు శిక్షలు కూడా అమలు చేయడం జరుగుతుందని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, వారు ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజారం వద్ద చెక్ పోస్టును పరిశీలించిన అదనపు కలెక్టర్

**మల్యాల, ప్రభాత వార్త:** కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండలం రాజారం ఎస్ఆర్ఎస్‌సి కాల్వ సమీపంలో ఏర్పాటు చేసిన సమీకృత చెక్ పోస్టును గురువారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రకుల్ దేశాయి ఆకస్మికంగా సందర్శించి ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలతో తనిఖీ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల సామాగ్రి, డబ్బు, మద్యం అక్రమంగా తరలిపోకుండా గట్టి తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ మునిందర్, గిర్దావర్ తిరుపతి, ఎస్ఎస్‌టి టీం సభ్యులు పాల్గొన్నారు.



## పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి

- ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ ఆకస్మిక తనిఖీ - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల క్రమంలో ఏర్పాటు చేసిన పర్యవేక్షణ బృందాలు అప్రమత్తంగా ఉండి నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి సూచించారు. గురువారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వ్యవసాయ శాఖ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్( సి-విజిల్, ఎన్‌జిసి, ఈ-సువిధ,) ఎక్స్పెండేచర్ మానటరింగ్ కమిటీ, 1950 కాల్ సెంటర్ కేంద్రాలను సిపి, జేసీ ఇతర అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి విభాగం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకునేలా జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా సి-విజిల్ పోర్టల్‌ను పరిశీలించారు. అనంతరం రిజిష్టర్లను పరిశీలించి, ఎన్నికల విధుల కొరకు కేటాయించిన సిబ్బంది వారికి కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని,



ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్‌ఓ(ఇంచార్జీ) పవన్‌కుమార్, సిపిఓ కొమురయ్య, ఏఓ సుధాకర్, డీఏఓ శ్రీధర్, డిఐఒ శివరాములు, సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీం, ఉపకార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ సిహెచ్.కొండయ్య, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డివైఓ వెంకట రాంబాబు, డిఎం సివిల్ సప్లై రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.